మహేంద్రా
దర్బార్ బత్తి
MAHENDRA DURBAR BATHI
ESTD 1945
మహేంద్రా దర్బార్ బత్తి
INDRA PERFUMERY WORKS
NO. 23. KOLAR (MYSORE STATE)

ఆంధ్రపత్రిక

అన్ని శుభదినములలో బహూకరించుటకు
క్రొత్త నృత్య అందరికీ అవసరమైనది. ధర రు. 2·50 పోస్టేజి 85 న.పై.
లిఫ్‌కో శుభదిన ప్రేమకానుక
LIFCO., Madras-17; M. Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches; and Higginbothams, Mount Road, Madras-2 & Railway Stalls.

301672
Regd No. M 1118
FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం: 50 సంచిక 35
సోమవారం 6-5-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ప్రామాణికపాఠ్యగ్రంథాల రచయితలకు, ప్రచురణ కర్తలకు ప్రభుత్వ ధనసహాయం

అల్జీర్స్‌లో శ్రీనాసర్

బెన్ బెలా ప్రభృతి నాయకుల ఘనస్వాగతం

అల్జీర్స్, మే 5: అల్జీరియాలో పర్యటించే నిమిత్తము ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ నిన్న యిక్కడకు వచ్చిన సందర్భంగా వారికి ఘన స్వాగత మివ్వబడినది.

అధ్యక్షుడు నాసర్ లాంచీమండి దిగగానే అల్జీరియా ప్రధాని శ్రీ బెన్‌బెల్లా స్వాగతించి వారిని కౌగలించుకున్నారు. ఓడ రేవువద్ద చేరిన వేలాది స్థానిక ప్రజల హర్షధ్వానాలతో సముద్ర తీర ప్రాంతమంతా మారుమోగింది. శ్రీ నాసర్ గౌరవార్థము శత ఘోషలు పేల్చబడినవి. శ్రీ నాసర్‌ను చూడాలని తొక్కిళ్ళుపడుతున్న ప్రజలను అదుపు చేసేందుకై పోలీసులు పలుమార్లు గాలిలోకి విప్పళ్ళు పేలవలసి వచ్చింది.

1956 లో ఇంగ్లండ్, ఫ్రాన్సు, ఇజ్రేల్‌ల దురాక్రమణ వెదుర్కొంటూ ఈజిప్టు జరిపిన పోరాటం స్మారకార్థము పారిస్ 'బాస్టిల్ స్క్వేర్'కు "పోర్టు సయిద్" అని అధ్యక్షుడు శ్రీ నాసర్ విప్పు నామకరణం చేశారు.

శ్రీ నాసర్‌కు మిత్రతమివ్వడానికి వెళ్లినప్పుడు శ్రీ బెన్‌బెల్లా వెంట అల్జీరియా మంత్రులు అందరూనూ, రాష్ట్రపతి లావారు వున్నారు.

అరబ్ రాజ్యాల భవిష్యత్‌నుగూర్చి అధ్యక్షుడు నాసర్, అల్జీరియా నాయకులతో చర్చిస్తారని తెలుస్తున్నది.

విశ్వవిద్యాలయస్థాయిలో కేంద్ర విద్యాశాఖ పథకం

విదేశీ చౌకగ్రంథాల పోటీని తట్టుకో, రీగేట్లుగా ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 5

విశ్వవిద్యాలయ విద్యార్థులకు విదేశీయులు చౌకగా ముద్రించి సప్లయిచేసే వాచక గ్రంథాలతో పోటీచేయగలిగేట్లుగా, ప్రామాణికమైన పాఠ్యగ్రంథాలు రచించే భారతీయ రచయితలకు ధనసహాయంచేసే ఒక పథకాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ రూపొందించింది.

విశ్వవిద్యాలయ విద్యార్థులకు దీనికి పనికి వచ్చే పాఠ్యగ్రంథాలు గాని, లేదా పరిశోధనకు పనికి వచ్చే గ్రంథాలుగానీ రచించిన రచయితలు, వాటిని ప్రచురించే ప్రచురణకర్తలు, ప్రభుత్వ సహాయం కోరవచ్చు. ప్రస్తుతానికి ఇది కేంద్ర ప్రభుత్వ సహాయానికి సంబంధించిన పథకమే గనుక, ఈ ప్రచురణలు ఇంగ్లీషులో ఉంటేనే సహాయానికి అర్హమవుతాయి.

భారతీయ రచయితల వాసిని గ్రంథాలు, ఉపయుక్తమైనవిగా నిర్ణయించే, వాటికి చౌక గ్రంథాలుగా ప్రచురితమైతే విద్యార్థుల బృందం గిరాకీ కలిగిస్తుంది. ఈ బృందం పరిశీలన నివేదికను, విద్యామంత్రిత్వశాఖ, శాస్త్రీయ పరిశోధన మంత్రిత్వశాఖ, విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం-వీటి ప్రతినిధులతో కూడా ఒక సంఘం సమీక్ష చేస్తుంది. గ్రంథాల ఎన్నిక విషయంలో ఈ సంఘం నిర్ణయమే తుది నిర్ణయం.

సహాయానికి ఎంచుకున్న గ్రంథాల విషయంలో, వాటి చిల్లర అమ్మకం ధరలు పెరగకుండా ఒకస్థాయిలో ఉండేట్లుగా, ప్రచురణ సంస్థలతో సంప్రదించినట్లు, ఆ గ్రంథాలకు ప్రభుత్వం ఎంత సహాయం చేయవలసింది విద్యా మంత్రిత్వశాఖ నిర్ణయిస్తుంది.

"ఈ పథకానికి గతిని పరిమితి 5 వేలుగా నిర్ణయించాలని సంకల్పించారు. తృతీయ ప్రణాళికలో మిగతా మూడు సంవత్సరాలకు ఈ పథకంకోసమని మొత్తం 4 లక్షలు కేటాయించడమైంది."

విదేశీయులు చౌకగా ప్రచురించి సప్లయి చేసే పాఠ్యగ్రంథాలపోటీతో తట్టుకునేందుకు, స్వదేశీయులు రచయితలు మన్నికగల పాఠ్యగ్రంథాలు రచించి ప్రచురించేందుకు ఈ పథకం ప్రభుత్వాన్ని విద్యార్థులందు.

ఇంతవరకు దాదాపు 40 బ్రిటిష్ పుస్తకాలు పౌండ్ ధరలకు మన దేశంలో సప్లయి చేసేటందుకు బ్రిటిష్ ప్రభుత్వం సహకారం చేసింది. అమెరికా సహాయ గ్రంథాల పథకం క్రింద పుస్తకాలకు సి. ఆర్. 480 పథకం క్రింద అమెరికా నుండి సహాయం అందుతోంది. విజ్ఞాన శాస్త్రాలలోనూ, సాంఘిక శాస్త్రాలలో మన గ్రంథాలను ఇంగ్లీషులో అనువదించి సరసగా చేస్తామని రష్యా చెప్పింది. కేంద్ర ప్రభుత్వ శాస్త్ర పరిశోధక మంత్రిత్వశాఖ, రష్యా ప్రతిపాదనను ఇప్పుడు పరిశీలిస్తోంది.

ఓడలో ఊపిరాడక 500 గొర్రెల మృతి

కొలంబో, మే 5 ఆస్ట్రేలియా నుండి కువైట్‌కు ఓడలో తీసుకొనిపోబడుతున్న 5 వేల గొర్రెలు, ఊపిరాడక గత 10 రోజులలో 50 గొర్రెలు చనిపోయాయి. మరో 500 గొర్రెలు బాగా దెబ్బతిన్న స్థితిలో వున్నాయి. వీటిని తీసుకపోతున్న నౌకాకర్మికులు ఇండియన్ పోర్టు ఆఫ్ కొలంబోలో దిగి, "ఈ పశువులకు సరిపడిన మేత, నీరు లేకపోవడమే మరణానికి కారణం. ఓడలో ఇరుకుగా వుండడం వల్ల వీటి ఊపిరాడక చనిపోయాయి. మరో 10 రోజులుగా యిక్కడే వున్నవి.

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్, ఆయనసతీమణి రాష్ట్రపతి భవనంలో తేనీటివిందుకు హాజరై అనంతరం రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను దర్శించారు.

"చైనా దండయాత్రనుండి భారత రక్షణకు పాశ్చాత్యులు హామీ ఇవ్వాలి"

బ్రిటిష్ కన్సర్వేటివ్ సమితి సూచన: ఆయుధ సహాయంపై పాకిస్తాన్ అభ్యంతరాలను త్రోసిపుచ్చాలనికూడా సలహా

లండన్, మే 5:

"చైనా నిజంగా దండయాత్రచేసి ముందుకు త్రోసుకుని వచ్చేట్లయితే, భారతదేశాన్ని రక్షిస్తామంటూ పాశ్చాత్య రాజ్యాలు హామీఇవ్వాలి. చైనావల్లస్థానికమైన సంఘర్షణ లేదైనా వస్తే వాటిని భారతదేశం స్వయంగా ఎదుర్కొనవచ్చు" అని కామన్వెల్తు కన్సర్వేటివ్ సమితి నిన్న సూచించింది.

ఈ సమితి అభిప్రాయం, బ్రిటన్‌లోని కన్సర్వేటివ్ ప్రభుత్వ అభిప్రాయాలు కావు.

ఖచ్చితమైన ఈ సమితి వార్షిక సమావేశాలో ఆదివారంనాడు ఇరవై వర్షాల సందర్భంలో, ఈ పై అభిప్రాయాలను పొందువరుసగా సభ్యులకు ఒక నివేదిక అందజేసింది.

"చైనా, భారతదేశంతో తమ సరిహద్దును, వివాదాస్పదమైన సరిహద్దుగా మార్చివేసింది. ఈ తగాదా కమ్యూనిస్టుదేశాలకు, స్వతంత్ర రాజ్యాలకు మధ్య నలుగుతున్న బెర్లిన్ తగాదాల ఉంది. భారతదేశంపై చైనా చేయి చేసుకుంటే, పాశ్చాత్య రాజ్యాలు సహాయానికి సరియైనవి పెట్టవచ్చు. అయితే పాశ్చాత్య రాజ్యాలు వర్తించే విషయం స్పష్టంగా ఉండలేకపోతే, పరిస్థితి చిక్కులు వస్తాయి. పర్యవేక్షణతో చైనా ప్రవర్తించే ప్రమాదంఉంది."

"భారతదేశం ప్రతిఘటించలేనంతబలంతో భారీఎత్తున చైనా గనుక దండయాత్ర చేసినట్లయితే, పాశ్చాత్యరాజ్యాలు సంపూర్ణంగా భారతదేశానికి సహాయపడతాయన్న నమ్మకం కలిగిస్తుంది."

"ముఖ్యంగా ఈ విషయాన్ని రష్యనీయులకు అర్థమయ్యేట్లు చూడాలి. ఇటువంటి పరిస్థితి నిర్మాణంలో రష్యన్‌లకు బాధాకరమైన సందిగ్ధావస్థ వచ్చివడినట్లవుతుంది."

"భారత చైనాలమధ్య సరిహద్దును చెక్కుచెదరకుండా కాపాడాలి. అయితే, దండయాత్ర ఉధృతం కమ్యూనిస్టు రాజ్యాలమండిగాక ఒక కమ్యూనిస్టు రాజ్యంనుండే జరిగింది నుక, పరిస్థితము, విషయము అంతర విధానాన్ని పాశ్చాత్యరాజ్యాలు అనుసరించవచ్చు."

ఈ విషయం ఇలా ఉండాలి.

(1) చైనా నిజంగా పెద్దఎత్తున దండయాత్రచేసి ముందుకు చొచ్చుకొని వచ్చేట్లయితే, భారతదేశాన్ని రక్షిస్తామని పాశ్చాత్యులు బహిరంగంగా హామీ ఇవ్వాలి. ఇలా చేయడంలో కలిగే నష్టపరిణామాలను భారతదేశమే స్వయంగా ఎదుర్కొనవచ్చు. ఈ పోరాటం విషయం చైనాకు, మిత్రులుగా ఉన్నవారికి బహిరంగంగాకుండా అంతర్గతంగా తెలియజేయాలి.

(2) రష్యనీయులు క్యూబాకోసం భారతదేశం ప్రతిఘటిస్తే భారాన్ని మోయవలసిన అవసరంలేకుండా చూడుకుపోవడం పరిస్థితిని అయుధాలు సప్లయిచేయాలి. కావలసినంత విదేశీ ద్రవ్యాన్ని సమకూర్చాలి.

(3) పాశ్చాత్య రాజ్యాలనుండి వచ్చే సహాయం లోభారతదేశం తన రక్షణ బలాలను సమన్వయం చేసుకోవాలి. అయితే పాశ్చాత్య రాజ్యాలతో పాటు కుదుర్చుకోవలసిన అవసరమేమీ లేదు. అది సాధ్యమయ్యే కూడా కాదు.

(4) భారతదేశం పాకిస్తాన్‌పై దండయాత్ర చేస్తుందనే భయం విహారించాలి. లేదా, భారతదేశానికి ఆయుధసహాయం చేస్తున్నందుకు పాకిస్తాన్ తెలుపుతున్న అభ్యంతరాలను త్రోసివేయాలి.

నైలు నదిలో లాంచి మునక

150 మంది మరణం

కైరో, మే 5: నైలు నదిలో లాంచి నిన్న సగిపోయి 150 మంది నదిపాలైనారని నిన్న రాత్రి పశ్చిమాసియా వార్తాసంస్థ వెల్లడించింది.

ఎగువ ఈజిప్టులో మషెట్టా వద్ద ఈ ప్రమాదం జరిగింది

ఇప్పటికే 51 శవాలు కనిపించాయి అనధికార అంచనా ప్రకారం చనిపోయినవారి సంఖ్య 150-200 మధ్య ఉంటుంది.

ఈ ఓడలో చాలా ముస్లిం కుటుంబాలు నైలునది తూర్పు గట్టున, ఒకస్మశానవాటికకు వెళ్ళి తిరిగివస్తుండగా ఈ ఘోరసంఘటన జరిగింది

నదిమధ్యలో వున్న మరో ఓడ వెంటనే ఆ ప్రమాదం జరిగిన చోటికి వెళ్ళింది ఆ ఓడ సరంగులు సహాయపడ్డారు.

'ఇడీ, దోసె, సాంబారు' ఉత్తరాదివారు నేర్చిన దక్షిణాది పదత్రయం

న్యూఢిల్లీ, మే 4:—

దక్షిణాది భాషలను గురించి ఉత్తర భారతీయులకున్న పరిచయజ్ఞానం ఇంతవరకు 'ఇడీ; దోసె, సాంబారు' అనే మూడు పదాలకు మాత్రమే పరిమితమై ఉన్నదని నేడు రాజ్యసభలో ఎ. డి. మణి (ఇం) వెల్లడి చేశారు.

అధికారభాషా బిల్లు గురించి మాట్లాడుతూ వారు ఉత్తరాదివారు దక్షిణాదిభాషలను బాగా నేర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు పార్లమెంటు కార్యదర్శులకు దక్షిణ భారత్‌లో పర్యటించడం అవసరమని వారు సూచించారు

గోబీ ఎడారిలో చైనాచే అణ్వస్త్రపరీక్ష

లండన్, మే 5: అణ్వస్త్ర పాటవపరీక్షను జరిపేందుకు కమ్యూనిస్టు చైనా, సింకియాంగ్‌లోని గోబీఎడారిలో నువిశాల ప్రదేశాన్ని సర్వేచేయిస్తున్నట్లు గాంగటక్, సక్కిమ్‌నుండి వార్తలు వచ్చాయని 'డెయిలీమెయిల్' ప్రచురించింది.

నెలకరి 3 కిలోగ్రాముల ప్లూటోనియంను ఉత్పత్తి చేయగల 4 పెద్ద 'వాటర్ రియాక్టర్లు' చైనాలో పని చేస్తున్నవని కూడా పై పత్రిక పేర్కొన్నది

పౌరులలో నే భద్రత వుంది

మీ దీ, మీ దేశానిదీ కూడా

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఎన్నికలు

పలువురి ఉపసంహరణ

న్యూఢిల్లీ, మే 5: కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఉపనాయకునిఎన్నిక పోటీనుండి శ్రీ గురుముఖ్ సింగ్‌ముసాఫిర్, శ్రీ ఎస్. ఎం. అన్వార్, శ్రీ దివాన్ చమన్‌లాల్, ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావుగార్లు ఉపసంహరించుకున్నారు. కార్యదర్శి, కోశాధికారి, కార్యవర్గ సభ్యుని పదవులకు జరుగనున్న పోటీలనుండికూడా శ్రీ అన్వార్ తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. శ్రీ చమన్‌లాల్ కార్యదర్శి పదవికి జరిగే పోటీనుండి విరమించుకున్నారు. కార్యవర్గం ఎన్నికలకు మాత్రము పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఎన్నికల రేపు (సోమవారం) జరుగుతవి. పార్టీ ఉపనాయకుల పదవులకు పోటీలు లేకుండా ఎన్నిక జరిగేట్లు చూచేందుకు కృషి జరుగుతున్నది. ఇద్దరు ఉపనాయకుల పదవులకు యిద్దరు 5 మంది అభ్యర్థులు (నిన్న సాయంత్రము వరకు) పోటీచేయ నిలిచారు.

కార్యదర్శి పదవి జరిగే పోటీనుండి శ్రీ ఎం. హెచ్. శాస్త్రీల్, కుమారి శాంతా నాపిష్, శ్రీ హెచ్. సి. పాండాగార్లు విరమించుకున్నారు, ముగ్గురు కార్యదర్శుల పదవులకు 12 మంది, కోశాధికారి పదవికి ఇద్దరు, కార్యవర్గంలో 24 స్థానాలకు 59 మంది పోటీకి (నిన్న సాయంత్రంవరకు) నిలిచారు.

అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించు కునేందుకు గడువు నేటి మధ్యాహ్నంవరకు పొడిగించబడినది.

పశ్చిమ ఇరియన్‌కు సుకర్నో రాక

కాటాబారు (సుమాత్రా లండయా), పశ్చిమ ఇరియన్, మే 5:

ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నో ఇటీవల సాధించిన విజయం పశ్చిమ ఇరియన్ పశ్చిమ న్యూగినీ సందర్శించిన సందర్భంలో గతరాత్రి న్యూగినీ, తదితర ప్రాంత నృత్య, సంగీతకోవిదులు ప్రదర్శనలు చేసి ఆయనను రంజింపజేశారు.

పూర్వం డచ్ గవర్నర్ బస అయిన భవనంలో ఈ స్వాగత సన్మానాలు జరిగినవి. కొండ ప్రదేశంపై బసవుంది. దిగువ సముద్రంలో రష్యాలో నిర్మితమైన యుద్ధనౌక ఇరియన్ వున్నది. అందులోనే సుకర్నో యిక్కడకు వచ్చారు. దానికి తోడుగా జలాంతర్గాములు, రక్షణ నౌకలుకూడా వచ్చినవి.

సుకర్నో నిన్న పుదయం యిక్కడ దిగగానే ఆకాశ గౌరవార్థం ఆ ప్రదేశంలో సోవియట్ నిర్మిత జెట్ బాంబర్లు రెండు, అమెరికన్ నిర్మిత రవాణా విమానాలు ఆరు విహరించినవి.

అనంతరం ఒక పెద్దవలలో డాక్టర్ సుకర్నో ప్రసంగిస్తూ ఉత్తర పోర్నియో నిన్నటివారులను బలపరుస్తానని, మలేషియా ఫెడరేషన్‌ను వ్యతిరేకిస్తానని, బలప్రయోగాన్ని నిర్మూలిస్తానని వక్కాణించారు.

జాతీయ రక్షణనిధికి రు 53.19 కోట్లు

న్యూఢిల్లీ, మే 4: నేటివరకు రక్షణ నిధి నిమిత్తం కేంద్ర భాతాకు అందిన విరాళాల మొత్తం రు. 53.19కోట్లు. ఇందులో బ్రిటన్‌నుండి వచ్చిన విరాళాలు రు 28 కోట్లు తదితర దేశాలనుండి వచ్చినవి రు 45 కోట్లు.

బంగారం, బంగారునగల రూపంలో వచ్చిన విరాళాలు 21,24,633 గ్రాములు అవగా సుమారు 1,82,215 తులాలు.

సదీజలాల వివాదపరిష్కారంలో రాజకీయ దుర్కుథం

కేంద్రం వైఖరిపై రాష్ట్ర జనసంఘం నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మచిలీపట్నం, మే 5 నదీజలాల వివాదాన్ని జాతీయ దృక్పథంతో పరిశీలించకుండా రాజకీయమయంగా చేయబూస్తోందని కేంద్ర ప్రభుత్వాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ జనసంఘం ఆరవ వార్షికమహాసభ నేడు తీర్మానించింది. 1951 సంవత్సరం లో అంగీకరించబడిన పథకాలకు కేటాయించిన నీటిని తగ్గించకుండాను, వాటి నిర్మాణాలను నిలుపుచేయకుండాను అవసరమైతే అంతర్రాష్ట్రీయ నదీజలాల పంపిణీ నియమావళి అనుగుణంగాను, విద్యుత్ ఉత్పత్తి మున్నగువాని అవసరాలకు అనుగుణముగా పూర్వపద్ధతే ప్రకారం జరిపి దృష్టితో సాగర్యులు సహించవలసిన నదీజలాలను పట్టు ప్రకారం ఒకసంస్థాన్ని నియమించవచ్చునని. అయితే ఈ సంఘము వ్యవస్థాన్ని వ్యాయకాశ్రీత్వ పరిశీలించ నవసరములేదని ఈ తీర్మానములో పేర్కొన్నారు.

ఈ వివాదాన్ని కొన్ని రాజకీయపక్షాలు, రాష్ట్ర ప్రభుత్వాలు స్వార్థప్రయోజనాలకు ఉపయోగించుకొంటున్నారని, కేంద్రముకూడా ఈ తగాదాను రేకెత్తించి చైనా దురాక్రమణ వంటి ప్రమాదసమస్యలనుండి ప్రజల దృష్టిని మరల్చబూనడము శోచనీయమని పేర్కొన్నారు. ఈ వివాదము పై వ్యాయాధీశత్వంగా కేంద్రము తీర్పు ఇవ్వడాని వారు వ్యతిరేకించారు.

సభకు బజబూడి యజ్ఞనారాయణ అధ్యక్షత వహించారు.

రాష్ట్ర జనసంఘం కార్యదర్శి శ్రీ యల్. యస్. రాజు నివేదిక సమర్పిస్తూ రాయలసీమ వెల్లూరు, తెలంగాణా కొచ్చిదిల్లాల్లో మినహా మిగతా ప్రాంతములో మొత్తము 10 వేలమంది పట్టుబడువున్నారని 62 మందిని సమితులు ఏర్పాటు అయినవని తెలిపారు.

ఎన్నికల పరిస్థితిగూర్చి ప్రస్తావిస్తూ గత ఎన్నికలలో 70 శాతానికి 8 పార్లమెంటరీ స్థానాలకు పార్టీ పోటీచేసిందని వేలు ఎన్నికలకోసం కార్యదర్శి, మనము గెలుస్తామని విశ్వాసము లేకపోవడమువల్ల మనము మన శక్తి పుపయోగించి గెలుస్తామనుకున్న ప్రత్యామ్నాయ అభ్యర్థికి ప్రజలు ఓటువేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లోగా ప్రతిజిల్లాలో కొన్ని నిర్మిత విద్యాసంస్థలు శ్రద్ధగా పనిచేసేందుకుగాను ఒక సంఘటన కార్యదర్శిని నియమించాలని పార్టీ భావిస్తున్నట్లు చెప్పారు. 1961 లో పెద్దాపురం, గాజులపల్లి, కాకినాడ, పిఠాపురం, పరిగి, పరిగి గుర్రాలలో మహిళాజన సంఘాలు వారిచే జరిగిందన్నారు. గత సంవత్సరము పార్టీ కార్యక్రమాలు వివరించారు.

గయానాలో పారీ కార్యాలయాల సోదా

జార్జిటౌన్, మే 5 16 రోజుల క్రితం యిక్కడ సమ్మెకు ఇరుగుతున్న సందర్భంలో పోలీసులు విప్లవ కారకులు రాజకీయ క్రైస్తవ (ప్రభుత్వపక్ష) పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ, (ప్రతిపక్ష) పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్, (ప్రతిపక్షం యిన్న ఇండియన్ పార్టీ) ప్రధాన కార్యాలయాలను సోదాచేశారు.

కొన్ని ఆయుధాలు, పేలుడు పదార్థాలు దొరికినట్లు, హింసాత్మక చర్యలు నిమిత్తమే అవి దాచి ఉంచబడినట్లు అధికారులు తెలిపారు చేశారు.

దేశంలో పెట్రోలు విక్రయ బంకు నాలుగు రోజులకు మాత్రమే సరిపడా తెలుస్తున్నది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవసరమయ్యే ఇంధనానికోటా రెండువారాలకు మాత్రమే సరిపోతుంది. పారిశ్రామికాలకు కూడా విద్యుత్ కోతలు సరిపోవు మాత్రం ఉన్నట్లు తెలుస్తున్నది.

చైనా అధ్యక్షుని హత్యకు కుట్ర

కంబోడియాలో 12 మంది అరెస్టు

నామ్‌పెన్ (కంబోడియా), మే 5: కంబోడియా సందర్శన సందర్భంలో కమ్యూనిస్టుచైనాలధ్యక్షుడు శ్రీ లియూ షావోచి హత్య చేసేందుకు పన్నిన కుట్రలను కంబోడియా పోలీసులు కనుగొన్నట్లు అభిజ్ఞ వర్గాలవారు నిన్న యిక్కడి వెల్లడించారు.

4 రోజుల క్రితం శ్రీ లియూషావోచి యిక్కడకు రాగానే అయనను హత్యచేసేందుకు పథకాన్ని చైనా ఏజంటు కుట్రదారులు పన్నినట్లు తెలుస్తోంది.

ఈ కుట్ర విషయం చైనా గూఢచారి శాఖవారు కంబోడియా పోలీసులకు సూచించగా, కంబోడియా పోలీసులు కుట్రదారులు ఆయుధాలు, పేలుడు పదార్థాలు దాచిన స్థలాన్ని కనుక్కున్నారు. వారు పెనాంగ్ నుండి స్థానిక విమానాశ్రయానికి వెళ్లే రోడ్డు క్రింద త్రవ్విన 'బిలము'ను కూడా కంబోడియా పోలీసులు కనుక్కున్నారు. కనీసము 12 మంది దౌర్జన్యదారులు ఖైదు చేయబడినట్లు తెలుస్తున్నది.

ఈ హత్యాకుట్రను పురస్కరించుకొని, కంబోడియా పోలీసు భద్రతా శాఖలను పూర్తిగా తనిఖీచేసి దోషులను పట్టుకోవడంలో సహాయం చేస్తామని కమ్యూనిస్టు చైనా, కంబోడియాకు ప్రతిపాదించినదని అభిజ్ఞ వర్గాలవారు తెల్పారు.

కాంబోడియా అధినేత, చైనా అధ్యక్షుడు సర్దులు జరిపారు. వీరి సమావేశాలలో కంబోడియా మంత్రులు చైనా ఏజంటు కుట్ర సన్నివేశాలు తెలిపారు.

ఈ కుట్ర విషయం చైనా గూఢచారి శాఖవారు కంబోడియా పోలీసులకు సూచించగా, కంబోడియా పోలీసులు కుట్రదారులు ఆయుధాలు, పేలుడు పదార్థాలు దాచిన స్థలాన్ని కనుక్కున్నారు. వారు పెనాంగ్ నుండి స్థానిక విమానాశ్రయానికి వెళ్లే రోడ్డు క్రింద త్రవ్విన 'బిలము'ను కూడా కంబోడియా పోలీసులు కనుక్కున్నారు. కనీసము 12 మంది దౌర్జన్యదారులు ఖైదు చేయబడినట్లు తెలుస్తున్నది.

ఈ హత్యాకుట్రను పురస్కరించుకొని, కంబోడియా పోలీసు భద్రతా శాఖలను పూర్తిగా తనిఖీచేసి దోషులను పట్టుకోవడంలో సహాయం చేస్తామని కమ్యూనిస్టు చైనా, కంబోడియాకు ప్రతిపాదించినదని అభిజ్ఞ వర్గాలవారు తెల్పారు.

కాంబోడియా అధినేత, చైనా అధ్యక్షుడు సర్దులు జరిపారు. వీరి సమావేశాలలో కంబోడియా మంత్రులు చైనా ఏజంటు కుట్ర సన్నివేశాలు తెలిపారు.

'కిరిరామ్'పై విమానాల ఏర్పాటు ఎగురరాదని కాంబోడియా అధికారులు విమానాధ్యక్షులను జారీ చేశారు. 'కిరిరామ్'పట్టు పట్టుగల కొండపై విమానాల విధ్వంసక క్షిపణులను ఏర్పాటుచేశారు.

జాతిపిచక్షణ వ్యతిరేకత:

అలబామా నీగ్రోలపై "తోడేలు కుక్కల" ఉసి: స్త్రీలు, పిల్లలపై బెత్తముల పయోగం

రక్తసిక్తమైన పదేశంలో 1460 మంది అరెస్టు

బర్మింగ్‌హామ్ (అలబామా), మే 5: జాతివివక్షణకు నిరసనగా నీగ్రోలు నిన్న తిరిగి యిక్కడ ప్రదర్శనలు జరపగా వారిని చెదరగొట్టేందుకై అధికారులు వారిపై పులిపిండి "తోడేలు కుక్కలు" (అల్సేషియన్ జాతివి) ఉసిగొల్పారు; రబ్బరు గొట్టాలగుండా నీరు ధాటిగా చిమ్మారు: బెత్తములతో ఒళ్ళు హూనం చేశారు.

అమెరికన్ అధికారులపై చర్యల ఫలితంగా కుక్కలకాటుకు రక్షణ కారణమవుతోందని నీగ్రోలలో ఎల్లలతో, బట్టలు చీలిక యిన యువతులతో తడిసి చిరిగిన దుస్తులుగల బాలురతో ఆ ప్రదేశం మూసలుమన కుటతబరచింది.

యూడుడిశలనుంచి పెట్‌హాలుకు వెయ్యి మంది ప్రదర్శకులు నడవి వెళ్లుతుండగా ఈ ఘోరాలు జరిగింది

ఒక గుంపుపై పోలీసులు ఆల్సేషియన్ కుక్కలను త్రోలారు. అంతట నీగ్రోలవారు రివర్ జేస్ బెనెర్స్ ప్రదర్శకులు 30 సంవత్సరాల వయస్సు కలిగిన నీగ్రో వద్ద తుపాకులు వున్నవన్నారు

ఇంతవరకు 1400 మంది ప్రదర్శకులు అరెస్టు చెయ్యబడినట్లు తెలుస్తున్నది.

రాజమండ్రిలో సహకార సూలు మిల్లు

రాజమండ్రి, మే 5 రాజమండ్రిలో సహకార పద్ధతులు మిల్లు స్థాపనకుగాను ఏర్పడే సహకార సంస్థను నమోదు చేయుటకు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల రిజిస్ట్రార్ అనుమతి లభించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

రష్యా సాంస్కృతిక మంత్రితో కబీర్ చర్చలు

మాస్కో, మే 5: నేడు భారత శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొ. హుమయూన్ కబీర్ విదేశాలతో సాంస్కృతిక సంబంధాలను ఏర్పాటుచేసుకునే రష్యన్ ప్రభుత్వ కమిటీ అధ్యక్షుడు శ్రీ సెర్జెయ్ రోమనోవ్‌స్కీతో కలుసుకున్నారని టాస్ వెల్లడి చేసింది.

1963-64 లో సాంస్కృతిక, శాస్త్రీయ సహకార పథకం కాలుకు భారత-రష్యాసంఘం కార్యక్రమం గురించి వారు పరిశీలించినట్లు 'టాస్' తెల్పింది.

అభివృద్ధిశీలమధ్య సాంస్కృతికసహకారానికి కొత్త వప్పందంపై సంతకాలు జరపటానికి శ్రీ హుమయూన్ కబీరు నిన్న మాస్కోకు చేరుకున్నారు.

క్రీడారంగం

రాజమండ్రి సోకర్ ఫైనలు: రోడ్ ట్రాన్స్‌పోర్టు రాక

మైసూరు టీముపై 2-1 గోలులతో గెలుపు

రాజమండ్రి, మే 5: నిన్న సాయంకాల మిక్కడ మంకర స్వామినాయుడు పుట్ బాల్ టోర్నమెంటు రెండవ సెమిఫైనల్ "రిపే"లో హైదరాబాదు జట్టు ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు రిక్రియేషన్ క్లబ్ (హైదరాబాద్) కృష్ణరాజేంద్రలిబ్స్ (మైసూరు)ను 2-1 గోలులతో ఓడించివేసింది.

హైదరాబాద్ జట్ సైడ్ రైట్ బసిత్, ఒక గోలు, జట్ సెడ్ లెఫ్ట్ అజ్మత్ ఒక గోలు సాధించారు.

ఒక సెమిఫైనల్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ టీముకు ముంబాయి హైదరాబాద్ టీము నిటికాలేజి ఓల్డ్ బాయిస్ టీముకు జరుగుతుంది.

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

No. S & T/Rect/1/63

(1) దిగువ తెలిపిన ఉద్యోగమునకు యే రైల్వే సర్వీసు కమీషన్‌కు చెందినదైన నిర్ణీత ఫారములో ఇంగ్లీషులో పూర్తి చేయించిన దరఖాస్తులు గార్డన్ రీచ్, కలకత్తా-43 ఎడ్డగల దిగువ సంతకందారునికి 31-5-63 వ తేదీ సా. 5 గంటలలోగ అందునట్లు పంపవలెను. (షెడ్యూల్డు కులము/తెగల అభ్యర్థులు 14-6-63 తేదీకి అందునట్లు పంపవలెను)

(2) సక్రమంగా పూర్తి చేయని దరఖాస్తులు, సర్టిఫికేట్లు, కాపీలు అటెస్టుచేయించుకోని (అధికారి, ఆఫీసు స్టాంపు పోందా గలది) అనగా దరఖాస్తులో తెల్పినట్లు వయస్సు, అర్హతలు, అనుభవము, పొందిన అన్ని పరీక్షలలోని మార్కుల పట్టీలు వగైరాలను తెలుపునటువంటి సర్టిఫికేట్ల, కాపీలను జతపర్చనిచో నిరాకరించబడును.

(3) హెచ్చు వయో పరిమితులు (తేదీ 1-6-63 నాటికి అన్ని వయోపరిమితులు తప్పక సంతృప్తికరముగా నుండవలెను.)

(ఎ) షెడ్యూల్డు కులము/తెగల అభ్యర్థులకు మరియు భారతదేశమునందలి ప్రెంచి భాష మీడియముగా విద్య నభ్యసించిన పూర్వపు ప్రెంచి స్థావరులకు 5 సం॥లు, (బి) భారత పౌరులుగా వుంటూ సిలోన్‌నుండి వంపబడిన కాందిశీకులకు 3 సం॥లు సడలింపు గలవు.

(4) అభ్యర్థి పాస్‌పోర్టు సైజు ఫోటోను దరఖాస్తు ఫారముయొక్క 1 వ పేజీలోని కుడి వైపు క్రిందిభాగమందు చివర ఆతన్చవలెను.

(5) దరఖాస్తు ఫారములు ముఖ్యమైన రైల్వేస్టేషన్లమందిరు. 1/-చెల్లించినిపొందవచ్చును. (సివిలైన కాందిశీకులు/షెడ్యూల్డు కులము/తెగల వారికి 0-25 న. పై.)

(6) స్టాంపు వేయని, స్వంత చిరునామా గల కవరును దరఖాస్తుతో జతచేసి పంపవలెను.

(7) తమ ఫలితములను తెలుసుకొనగోరు అభ్యర్థులు స్వంత చిరునామా గలిగిన, 15 న. పై స్టాంపు అతికించిన కవరును దరఖాస్తుతోపాటు జతపర్చి పంపవలెను.

(8) 24 కి॥మీ మీటర్లకంటె ఎక్కువ దూరం ప్రయాణంచేయు షెడ్యూల్డు కులము షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు పరీక్ష/ఇంటర్వ్యూలకై వెళ్ళి తిరిగివచ్చుటకు ఉచితముగా పాసు లివ్వబడును.

(9) కేటగిరీలోని ఉద్యోగమునకు ఎమర్జంగా తెలిపిన విధముగా ఇవ్వబడు జీతం స్కేలుతో పాటు షరతులకులోబ్డైన కరవుబత్తెము, కంపెన్సేటరీ అలవెన్సులు వగైరా యివ్వబడును.

(10) అభ్యర్థులు ఇంటర్వ్యూ తరువాత వ్రాత పరీక్షలో పాల్గొనవలసియుండును.

(11) అప్రెంటీసులుగా యెన్నుకొనబడిన అభ్యర్థులు, వారి శక్తిమించిన ప్రత్యేక సందర్భములో తప్ప ప్రైవిగనుండి మానుకొనుటకు వీలు లేదు.

(ii) శిక్షణ పూర్తికాగానే ఉద్యోగమునకు యెన్నుకొనబడినయెడల వారు రైల్వే అడ్మిని స్ట్రేషను కోరినచో కనీసము 5 సంవత్సరములు పని చేయవలెను.

అభ్యర్థి రైల్వే అడ్మిన్‌స్ట్రేషన్‌లో కనీసము 5 సం॥లు పనిచేయకపోయినను లేక తన శక్తికి మించినపందర్భాలలో అప్రెంటిస్‌షిప్‌ను మానుకొనవలసివచ్చినను లేక సరిగా హాజరు కాలేక పోయినను లేక యే విపరీత మార్గములననుసరించి మానుకున్నను లేక షరతులకుతగినట్లు ప్రవర్తన సరిలేక పంపివేయబడినను లేక అప్రెంటిస్‌షిప్ పూర్తి చేయలేకున్నను లేక ప్రభుత్వఉద్యోగి వ్రాతమూలకమైన అంగీకారము లేక రాజీనామా చేసినను అట్టివారు మొత్తపు శిక్షణ/జీతము అనగా స్టయిఫండులో 12½% లేక జీతము అలవెన్సుల తిరిగి చెల్లించవలెను. ఇందు బ్రిటిషీ/అప్రెంటీసులకు యివ్వబడిన ప్రయాణపు, రన్నింగు అలవెన్సులు మినహాయింపబడును.

పై షరతులకు లోబడి పాటింపనియెడల శిక్షణ కాలపు సొమ్మునంతయు తిరిగి చెల్లించగలనని ప్రతి అభ్యర్థి తమ శిక్షణ/అప్రెంటీస్‌షిప్ ప్రారంభించుటకు ముందు ఒక ఇండెంనిటీ బాండును మరియు స్వయముగాను యితరులతోను కలసిన ఒక సెక్యూరిటీయు దాఖలు చేయవలసియుండును.

కేటగిరీ నెం. 1: ఒక అప్రెంటిస్ బ్లాక్ ఇన్‌స్పెక్టర్: (షెడ్యూల్డు కులముల వారికి రిజర్వుచేయబడినది) షెడ్యూల్డు కులములకు చెందని అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయవచ్చును. శిక్షణ: నెలకు స్టయిఫండు రు. 250/-వంతున ఒక సం॥కు. మరియు విజయవంతముగ పూర్తిచేసిన తర్వాత స్కేలు: రు. 335-15-425 (ఎ.ఎస్) ఈ ఉద్యోగము నిర్వహించు ఖాళీల సమసరించి యుండును.

వయస్సు: 20—30 సం॥లు. (ప్రభుత్వ ఉద్యోగులు, కాందిశీకులు, యుద్ధ వర్తీసు అభ్యర్థులు మరియు రిజర్వ్‌స్టులకు సడలింపు లేదు)

అర్హతలు: అప్రెంటీసు బ్లాక్ ఇన్‌స్పెక్టరుకు ఎలక్ట్రికల్ యింజనీరింగులో డిగ్రీ.

సెక్యూరిటీ డిపాజిట్టు: రు. 100/-

చీఫ్ సిగ్నల్ & టెలికం. ఇంజనీర్.

జాతీయ చతురంగ పోటీలు

ఆరన్ అవకాశాలు

బొంబాయి, మే 4 రెండేళ్లకొకసారి జరిగే జాతీయ చతురంగపోటీలు ఈసారి యిక్కడ రేపు నుంచి పారంభంకాబోతున్నవి. మద్రాసు ఆటగాడు మ్యాన్యుయల్ ఆరన్ చాంపియన్‌షిప్ నిలబెట్టుకోడానికి రెండవసారి ప్రయత్నిస్తారు.

శ్రీ ఆరన్ 1957 లో శ్రీ రామదాస్ గుప్తాకు రన్నర్ అప్ అయినారు. 1959లో ఢిల్లీలో తొలిసారి జాతీయ చాంపియన్‌షిప్ సాధించారు. 1961 లో హైదరాబాద్‌లో దానిని నిలబెట్టుకొన్నారు. ఇప్పుడు రెండుసారి టైటిల్ వేటలో మళ్లీ ప్రయత్నమే చెయ్యబోతున్నారు. ఈయన మంచి "పదును"లోవున్నాడని అంటున్నారు.

ఈ సంవత్సరం 68 మంది పోటీచేస్తున్నారు. వీరిలో మహమ్మద్ హుస్సేన్, హుసేన్ అలీ (హైదరాబాద్), సుబ్బరాయుడు (రన్నర్‌అప్), రామచంద్రన్ (బాంబే చాంపియన్) ఫరూక్ అలీ పిరోజ్‌షా (మహారాష్ట్రవారు) ప్రముఖులు.

15 రాష్ట్రాలు నలుగురేసినంతున ఈ పోటీకు పంపినవి. రాష్ట్ర చతురంగ సంఘాలు ఢిల్లీ ప్రాంతాలనుంచి ఇద్దరు ఎన్. వేణుగోపాల్ గౌహతి), ఆచార్య ఎస్. ఎస్. పి. వర్మ (పాట్నా) వ్యక్తిగత హోదాలో ఎంట్రీలు పంపారు.

డేవిస్‌కప్ పోటీ

వాయిదా

వర్షం మూలంగా

టోకియో, మే 5: డేవిస్‌కప్ (టెన్నిస్) టూర్నమెంటులో ఫైనల్‌లో భారత్-జపాన్ రెండవ రౌండు సింగిల్స్ పోటీలకు కూడా వర్షం వల్ల అంతరాయం వచ్చింది. ఆరవతేదికి పోటీ వాయిదా పడింది.

ఇప్పటికి భారత్ 2-1 మ్యాచిలతో ఆధిక్యత వహించి వుంది.

ఉత్తమ పంచాయతీగా పూండ్ల

బాపట్ల, మే 5: బాపట్ల పంచాయతీ సమితి ప్రాంతంలోని పూండ్ల పంచాయతీ ఉత్తమమైనదిగా ఎన్నుకోబడినది.

వివాహం

మద్రాస్, మే 5: ఫిలిం ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు విజయవాహిని స్టూడియోల అధిపతి, అఖిలభారత మాస్టర్ ప్రింటర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. నాగిరెడ్డి, దంపతులు ఇవాళ పడవటిలోని తమ నివాసమైన 'చందమామ' భవనములో తమ కుమారుడు చి॥ విశ్వనాథ రెడ్డికి ఢిల్లీ వాసి పుల్లు శ్రీయస్. ఆర్. రెడ్డికుమార్తె చి॥ సౌ॥ శకుంతలతో వివాహము జరిపించారు. తమ కుమార్తె చి॥ సౌ॥ శారదను ఉత్తర ఆర్కాట్ జిల్లా తిరుపత్తూరుకు చెందిన న్యాయవాది శ్రీ కె. జయరామ రెడ్డి కిచ్చి కుమారుడు చి. కేశవచంద్రరెడ్డికి ఇచ్చి వివాహం చేశారు.

ముఖ్యమంత్రి కామరాజనాడార్, కేంద్ర సమాచారమంత్రి డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్‌మంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి, వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బ్రహ్మరెడ్డి, మాజీమంత్రి శ్రీ ఎస్. టి. పి. పట్టాభిరామారావు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, మద్రాస్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్, ప్రముఖ్ అహమ్మద్, మద్రాస్‌లోని అమెరికన్, రష్యన్ దౌత్యఉద్యోగులు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ షెట్టీ, పోలీస్ కమిషనర్ శ్రీ మహాదేవన్, మద్రాస్ ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ కులందైవేలు, కేంద్ర ప్రభుత్వ, మద్రాస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల ఉన్నతోద్యోగులు ముహూర్తమువకుచ్చిన వచ్చిన పెద్దలలో ఉన్నారు.

పత్రికలు, ముద్రణాసంస్థలు, వ్యాపార సంస్థల ప్రతినిధులు, ఫిలిం సంస్థల యజమానులు, కళాకారులు, ప్రముఖులు ఎస్. ఎస్. వాసన్, ఎ. వి. మెయ్యప్ప, చెట్టియార్, ముత్తుకృష్ణప్ప రెడ్డియార్, ఎ. ఎల్. శ్రీనివాసన్, వి. సి. సుబ్బరామన్, జెమినీ గణేశన్, శ్రీమతి సావిత్రి, ఎన్. టి. రామారావు, రామకృష్ణప్రసాద్, మనోహర్, భీమ్‌సింగ్, సుశీల, సుందరబాయి నవాతా, కె. వి. రెడ్డి, పుల్లయ్య, పి. రామకృష్ణ, శ్రీమతి భానుమతి, బి. ఎన్. రెడ్డి (జయంతి) వివాహానికి వచ్చిన వారిలో వున్నారు. ఇరువురికు అనేకమంది నుండి శుభాకాంక్షలు, బహుమతులు అందాయి.

అమెరికా సమాచారశాఖవారు మద్రాసులో నూరుతున్న ప్రపంచంపట్ల కార్మికుల వైఖరి అన్న విషయంపై సదస్సును ఏర్పాటు చేశారు. ఈ నెల 2-వ తేదీన యీ సదస్సు పారంభంలో హిందూ పత్రిక ఉపసంపాదకుడు శ్రీ వి. కె. నరసింహన్ ఉపన్యసిస్తున్నప్పటి చిత్రము.

గ్రామీణ వైద్యశాలలు

—సిబ్బంది స్థితిగతులు

జిల్లా బోర్డులు పోయాయి. వాటి స్థానే జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు వచ్చాయి. గ్రామ వైద్యశాలలను పంచాయతీ సమితులకు అప్పగించారు. పంచాయతీ సమితులలోని గ్రామ వైద్యశాలలకు జిలా పరిషత్తువారు నిర్వహించుచున్నారు. లోగడ జిలా బోర్డులు ఉన్నప్పుడు జిల్లాలోని అన్ని గ్రామ వైద్యశాలలకు యూనిఫారంగా మందులు బడ్జెటు ఇచ్చేవారుగాని ఇప్పుడు అటు గాదు. ఒక పంచాయతీ కమిటీలో ఒక విధానంగాను మరియొక పంచాయతీ సమితిలో మరియొక విధానంగాను మందులు సప్లై చేయుచున్నారు. ఉదాహరణ :—గుంటూరు జిలాలో రూరల్ డిస్పెన్సరీలకు జిల్లా పరిషత్తువారు సాలుకు రు. 1,400, తమమని బాకువారు రు. 1500, తాడికొండ బ్లాకువారు రు. 2000, రాజుపాలెం బ్లాకువారు రు. 1000, మందులు సప్లయి చేయుచున్నారు. ఇందువలన ఎక్కువ మందులు పొందిన రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లతోపాటు తక్కువ మందులు పొందిన రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు రోగులకు ఎక్కువ సేవ జేయలేకున్నారు. మరియు ప్రజల మన్నన లను కూడ పొందలేకున్నారు.

లోగడ గుంటూరుజిలా బోర్డు ఉన్నప్పుడు అన్ని రూరల్ అండ్ స్పెన్సరీలకు ఒక్కొక్క సర్వెంటు యుండేవారు. వారి జీతాలు నెలకు రు. 8—18 డి. ఏ. యుండేదిగాని, నేటి పంచాయతీ సమితులులేజిల్లా పరిషత్తులో వారిని తీసివేసి, కొన్ని డిస్పెన్సరీలలో పార్టు టయం సర్వెంటును, కొన్ని డిస్పెన్సరీలలో స్వీపర్లను నియమించారు. వీరి జీతాలు నెలకు రు. 10,8 5 చొప్పున సిక్సుడ్ లేదు.

ఇప్పటికి భారత్ 2—1 మ్యాచిలతో ఆధిక్యత వహించి వుంది.

ఉత్తమ పంచాయతీగా పూండ్ల

బాపట్ల, మే 5: బాపట్ల పంచాయతీ సమితి ప్రాంతంలోని పూండ్ల పంచాయతీ ఉత్తమమైనదిగా ఎన్నుకోబడినది.

వివాహం

మద్రాస్, మే 5: ఫిలిం ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు విజయవాహిని స్టూడియోల అధిపతి, అఖిలభారత మాస్టర్ ప్రింటర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. నాగిరెడ్డి, దంపతులు ఇవాళ పడవటిలోని తమ నివాసమైన 'చందమామ' భవనములో తమ కుమారుడు చి॥ విశ్వనాథ రెడ్డికి ఢిల్లీ వాసి పుల్లు శ్రీయస్. ఆర్. రెడ్డికుమార్తె చి॥ సౌ॥ శకుంతలతో వివాహము జరిపించారు. తమ కుమార్తె చి॥ సౌ॥ శారదను ఉత్తర ఆర్కాట్ జిల్లా తిరుపత్తూరుకు చెందిన న్యాయవాది శ్రీ కె. జయరామ రెడ్డి కిచ్చి కుమారుడు చి. కేశవచంద్రరెడ్డికి ఇచ్చి వివాహం చేశారు.

ముఖ్యమంత్రి కామరాజనాడార్, కేంద్ర సమాచారమంత్రి డాక్టర్ బెజవాడ గోపాల రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్‌మంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి, వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బ్రహ్మరెడ్డి, మాజీమంత్రి శ్రీ ఎస్. టి. పి. పట్టాభిరామారావు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, మద్రాస్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్, ప్రముఖ్ అహమ్మద్, మద్రాస్‌లోని అమెరికన్, రష్యన్ దౌత్యఉద్యోగులు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ షెట్టీ, పోలీస్ కమిషనర్ శ్రీ మహాదేవన్, మద్రాస్ ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ కులందైవేలు, కేంద్ర ప్రభుత్వ, మద్రాస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల ఉన్నతోద్యోగులు ముహూర్తమువకుచ్చిన వచ్చిన పెద్దలలో ఉన్నారు.

పత్రికలు, ముద్రణాసంస్థలు, వ్యాపార సంస్థల ప్రతినిధులు, ఫిలిం సంస్థల యజమానులు, కళాకారులు, ప్రముఖులు ఎస్. ఎస్. వాసన్, ఎ. వి. మెయ్యప్ప, చెట్టియార్, ముత్తుకృష్ణప్ప రెడ్డియార్, ఎ. ఎల్. శ్రీనివాసన్, వి. సి. సుబ్బరామన్, జెమినీ గణేశన్, శ్రీమతి సావిత్రి, ఎన్. టి. రామారావు, రామకృష్ణప్రసాద్, మనోహర్, భీమ్‌సింగ్, సుశీల, సుందరబాయ్ నవాతా, కె. వి. రెడ్డి, పుల్లయ్య, పి. రామకృష్ణ, శ్రీమతి భానుమతి, బి. ఎన్. రెడ్డి (జయంతి) వివాహానికి వచ్చిన వారిలో వున్నారు. ఇరువురికు అనేకమంది నుండి శుభాకాంక్షలు, బహుమతులు అందాయి.

డాక్టరు అవ్వాళ్ దత్తాత్రేయశర్మ

[గుంటూరుజిల్లా రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ల సంఘం సహాయ కార్యదర్శి]

మెంటు షరతులపైన కంట్రాక్టు బేసిస్ మీద పని చేయుచున్నారన్ని అందువలన వీరికి కొత్త జీతాలు ఇచ్చుటకు అర్హులు కారని యును, అన్ని బాకు డెవలప్‌మెంట్ ఆఫీసరకు జిలా పరిషత్ సెక్రటరీలకు తెలియజేసినారు. కాని, కొంతమంది బాకు డెవలప్‌మెంటు ఆఫీసరు ఎగ్రిమెంటు వ్రాసివ్వని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లకు మంత్రసానులకు ఈ కొత్త జీతములు మంత్రసానులకు ఈ కొత్త జీతములు ఇస్తున్నారు. కాని, కొంతమంది బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్లు ఎగ్రిమెంటు వ్రాసివ్వకపోయినను ఆ షరతులమీదనే పని చెయుచున్నారుగాన ఇచ్చుటకు వీలు లేదని ఇచ్చుటలేదు. ఇది కేవలం అన్యాయము. లోగడ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లకు 1946— వ సంవత్సరము నెలకు రు. 41— పైసలు ఇచ్చెడివారు. 1947 లో రు. 50 —లు, 1949 లో రు. 65లు, 1959 లో రు. 90 లు చేశారు. అట్టి మంత్రసానులకు నెల 1 కి రు. 25 లు, తరువాత రు. 30, 40, 50 లుగా పెంచారు. వీరు ఎప్పుడూ ఎగ్రిమెంటు షరతులమీదనే పని చేయుచున్నారు. ఇన్నిసార్లు కొత్త జీతాలు పొందిన రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు, మంత్రసానులు ఈ కొత్త జీతాలు పొందుటకు ఎందుకు అర్హులుగారో అర్థమగుట లేదు.

పోతే కర్నూలు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు సూచించిన రూలు నెం. 5 ప్రకారము అయినను, వీరు పార్టుటయం సర్వెంట్సు గాని, కంటింజెన్సు స్టాపుగాని, వర్కుచార్జి ఎస్టాబ్లిష్‌మెంటువారుగాని కాదు. ఏమున వీరు ఇతర ఉద్యోగులవలె రోజుకు 5 గంటలు పనిచేసి, ఆర్జితలు కేసులను రాత్రిలబవల్లు చూచుచున్నారు. వీరు రాత్రులయందు పని మిషను తిరిగిదే స్టేషను కదలరాదు. వీరి సబ్ సిడికంటింజెంటునుండి గాక, గవర్నమెంటు ప్రొవిన్షియల్ ఫండ్స్‌నుండి పే బిల్లు ఫారములమీద ఇస్తున్నారు. ఇట్టి పరిస్థితులలో రూలు నెం. 5 ఎలా వీరికి వర్తించుతుందో అర్థం అగుటలేదు. రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు ఆఫీసర్లకువలె ట్రాన్సిలింగ్ ఎలిమెన్సుకు, డైరీ ఎలిమెన్సుకు అర్హులై యున్నారు. రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు కోర్టుకు వెళ్ళినట్లు ట్రాన్సిలింగ్ ఎలిమెన్సు, డైరీ ఎలిమెన్సులు పొందుచున్నారు. ఈ సంగతులు అందరికి తెలిసియేయున్నవి. కావున గవర్నమెంటువారు వీరి స్థితి గతులను తెలిసికొని, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లకు, మంత్రసానులకు, జి. వో. లో నిర్ణయించిన ప్రకారం కొత్త జీతాలు ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రూరల్ డిస్పెన్సరీలకు యూనిఫారంగా మందులు సప్లై చేయాలని, ప్రతి డిస్పెన్సరీకు ఒక పూర్టటయం సర్వెంటు నెల 1 కి రు. 30 లు తక్కువ లేకుండా నియమించాలని, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లకు ఎల్. ఎస్. మెడికల్ ఆఫీసర్లకు గల తేడాయున్నను, పనిచేయు కాలం తేడాయున్నను ఇండియన్ మెడికల్ డిపార్టుమెంటు వారికి, జిలా పరిషత్తు మరియు పంచాయతీ సమితులకు విశదంగా తెలియజేయాలని కోరుచున్నాను.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7;

ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.1

మంగళవారం మే 7

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 సమ్మేళనం 7 20 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-30 సుగమ సంగీత: బాగీరథీ శర్మ, బృందం: భజన్ 7-45 శాస్త్రీయ సంగీత బసవరాజ్ రాజగురు 8-15 విజయవాడ వరి 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము తగాదాలు, పరిష్కారాలు సంగీతం 1-00 పనివారి విజయవాడనుండి రిలే) 1-30 వాద్యగోష్ఠి: యువిద్వాంసులు 1-40 హిం. వా. 2-00 బి వరి 2-10 ఉ. వా. 2-20 బి వరి 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు కార్యక్రమవివరణ 6-05 హిం. వా. 6-20 నగర వాణి 7—15 కన్నడ శ్రోతలకు 7-30 వరి 7-45 తెలుగు వార్తావాహిని 8-00 భక్తులు కోరిన పాటలు 8-30 భువనేశ్వరి ప్రొవిన్షియల్ కార్మికులు 8-40 ఆంగ్ల సంగీతం (ఢిల్లీనుండి రిలే) 8-55 నేటివిశేషం 9-15ఉ. వా. 9-30 వారి కథ (విజయవాడనుండి రిలే) 10-35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరి 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు.)

8-00 ఎ॥ 9-00 ప్రసారసమాప్తి.

(42. 02 మీటర్లు)

మ॥ 12-30 ఎ వరి 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి.

(60.1 మీటర్లు.)

సా॥ 6-00 ఎ వరి 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్య కార్యక్రమము స్వీయ కవిత విశ్వనాథ సత్యనారాయణ 7- 5 రేడియో వార్తావాహిని (హైదరాబాద్‌నుండి రిలే) 8 పాంచజన్యం రూపకం 8-30 ఫిల్మ్ సంగీతం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశము: విశ్వ వాణి భూతము 9-30 రాష్ట్ర సమీక్షమై శ్రీ హరికథ శ్రీ రామచంద్రరావు 10-35 వాతావరణ సూచన జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరి 7-15 సంగీత మంజరి 7-30 ఎ వరి 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ప్రసార సమాప్తి 1 00 కదంబం 1-15 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీ)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎవరె 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు 6-30 కార్యక్రమ వివరణ 6-35 ఆటమేలా పట్నా బిహార్ 7-15 గోటువాద్యం 7-30 (తమిళం) ప్రసంగం 7 45 ఎ॥ 8-55 నేటి ముఖ్యాంశం 9-15 భారతదేశం - విశ్వభూతి. 9-30 ఆంగ్ల సంగీతం 9-45 ఎవరె 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

తిరునాల్: సరస్వతి స్వామ్యాయము గోష్ఠి 8-55 ఎ వరె 9-15 భారత దేశము - విశ్వభారతి 9-30 ఎ వరె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని సంప్రదాయ కీర్తనలు వి. శ్రీనివాసన్ బృందం 6-55 సూక్తిముక్తావళి 7.15 నేటివిశేషం 7-20 చతురంగం కదంబ కార్యక్రమము 7-30 కిశోరి బాలా కర్ 8-15 దేశభక్తి గేయాలు 8-30 స్వాతి తిరునాల్ కృతులు: రుక్మిణి సౌందరరాజన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 పనివారి స్త్రీలకార్యక్రమము 1-30 భారతదేశం విశ్వభూతం, రూపకథ 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హిం. వా. 6-20 గ్రామస్థులకు రేడియో గోష్ఠి సంగీతము 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్య కార్యక్రమము స్వీయ కవిత విశ్వనాథ సత్యనారాయణ 7- 5 రేడియో వార్తావాహిని (హైదరాబాద్‌నుండి రిలే) 8 పాంచజన్యం రూపకం 8-30 ఫిల్మ్ సంగీతం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశము: విశ్వ వాణి భూతము 9-30 రాష్ట్ర సమీక్షమై శ్రీ హరికథ శ్రీ రామచంద్రరావు 10-35 వాతావరణ సూచన జనగణమన ప్రసార సమాప్తి.

కేంద్రపాలిత ప్రాంతాలకు శాసనసభల ఏర్పాటు బిల్లు

లోక్‌సభ ఆమోదం: ప్రాంతీయమండలులు తాత్కాలిక శాసనసభలుగా ఏర్పాటు

అహింస అంటే పిరికితనంకాదు

భాండాగారి ప్రారంభోత్సవంలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, మే 3: అహింసా సిద్ధాంతములో పిరికితనమనేదము బలహీనతకుగాని పిరికితనానికిగాని చిహ్నముగాదు అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అహింసా గంధాలయానికి శంకుస్థాపనచేస్తూ చెప్పారు.

ఆయన యింకా యిలా అన్నారు: 'అహింసా' లాంటి ప్రశస్తమైన సూత్రాలను ప్రాణపూర్వకముగా చెబుతూ వాటిని ఆచరించేందుకు ప్రయత్నించని ప్రజలభోరణి చాలా విచారకరంగావుంది. మాటలకు చేతలకుమధ్య పొంతే భారత్‌లో వున్నంతగా మరేదేశంలోనూ లేదు. ఒకవైపు ఆసియాలో విశాలమైన వెడియూ, మధ్యధైర్యమైన వైఖరిగా నడిచిన పడుతూండటము ఒకదానికొకటి పూర్తి విరుద్ధంగా కనపడుతుంది. నాకు కేవలం, అహింసను అనుసరించాలంటే ధైర్యం, త్యాగము, ఎదుటవారి బలానికి లొంగనిభావం వుండాలి.

ఇతరదేశాలలో ప్రజలు ఉన్నతాశయాను గుర్తిత్కువగా మాటలాడతారు. ఏవరైనా కొంతమంది అలా మాట్లాడినా, వారు వాటిని తమజీవితంలో ఆచరించుటకు కనీసము ఏదో ఒకటి చేస్తారు. మనదేశంలోనో అహింసా లాంటి ప్రశస్తమైన ఆశయాలను నమూనా పూర్వకంగా పెట్టుకుంటూ జీవితంలో వాటికి కట్టు బడివుండక, ప్రశస్తమైన ఆ ఆశయాలను పాడుచేస్తున్నారు. ఇట్టి పరిస్థితులలో రూలు నెం. 5 ఎలా వీరికి వర్తించుతుందో అర్థం అగుటలేదు. రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు ఆఫీసర్లకువలె ట్రాన్సిలింగ్ ఎలిమెన్సుకు, డైరీ ఎలిమెన్సుకు అర్హులై యున్నారు. రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు కోర్టుకు వెళ్ళినట్లు ట్రాన్సిలింగ్ ఎలిమెన్సు, డైరీ ఎలిమెన్సులు పొందుచున్నారు. ఈ సంగతులు అందరికి తెలిసియేయున్నవి. కావున గవర్నమెంటువారు వీరి స్థితి గతులను తెలిసికొని, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లకు, మంత్రసానులకు, జి. వో. లో నిర్ణయించిన ప్రకారం కొత్త జీతాలు ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని రూరల్ డిస్పెన్సరీలకు యూనిఫారంగా మందులు సప్లై చేయాలని, ప్రతి డిస్పెన్సరీకు ఒక పూర్టటయం సర్వెంటు నెల 1 కి రు. 30 లు తక్కువ లేకుండా నియమించాలని, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లకు ఎల్. ఎస్. మెడికల్ ఆఫీసర్లకు గల తేడాయున్నను, పనిచేయు కాలం తేడాయున్నను ఇండియన్ మెడికల్ డిపార్టుమెంటు వారికి, జిలా పరిషత్తు మరియు పంచాయతీ సమితులకు విశదంగా తెలియజేయాలని కోరుచున్నాను.

ఇంగ్లీషు తెలిసినవారిలో అహింభావం

ప్రధానమంత్రి నెహ్రూ నిరసన

న్యూఢిల్లీ, మే 4: ఇంగ్లీషు తెలిసిన వారిలో నేటికీ ఆ భాష తెలియని వారికంటే అధికులమనే భావము వుందని ప్రధానమంత్రి నెహ్రూ పేర్కొన్నారు.

రాజ్యసభలో మాట్లాడుతూ ఇది 'పెద్దమనస్తత్వమని' అయన అన్నారు. 19 వ శతాబ్దములో అభివృద్ధిచెందిన తన జాతి చెందిన వడినా తాను ఈ మనస్తత్వముతో బాధపడినట్లు తెలియజేశారు.

సంకుచ

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ:

అమెరికతో అభిప్రాయభేదాలు వచ్చాయన్న మాట నిజంకాదు

శ్రీ సుబ్రహ్మణ్యం-జవాబు: రష్యాసహాయం చేస్తున్న వదంతులపై మంత్రి మౌనం

న్యూఢిల్లీ, మే 4: అమెరికా; భారత ప్రభుత్వాలమధ్య అభిప్రాయభేదాలు యేర్పడి నందువల్ల బొకారో కర్మాగారంనిర్మాణంఆలస్యం అవుతున్నదన్న వాదాన్ని కేంద్రభారీపరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో ఖండించారు.

"ఈమధ్య ప్రకటింపబడిన నివేదికలో కొన్ని కొత్తసమస్యలు పేర్కొనబడి నాయి. వాటినిగురించి ప్రభుత్వం పరిశీలన చేయవలసి వుంది. అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థతో సంప్రదించి ఈ సమస్యలను పరిష్కరించుకోవచ్చు. అందులో అసమంజసం ఏమీలేదు" అనిగూడా ఆయన చెప్పారు.

ఆ సంస్థతో ఎప్పుడు మంతనాలు ప్రారంభించడం మంచిదో త్వరలోనే అమెరికా ప్రభుత్వం సూచిస్తుందన్న విశ్వాసాన్ని గూడా ఆయన ఈ సందర్భంలో అభివ్యక్తంచేశారు.

ఈ కర్మాగారం నిర్మాణానికి రష్యాసహాయం చేస్తానన్నదటగదా అని కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఎటువంటి సమాధానము ఇయ్యలేదు.

"ఆప్రశ్నకు నేను జవాబుచెప్పను. నన్ను బలవంతం చెయ్యవద్దు" అన్నారు.

ఈ ప్రాజెక్టు విషయంలో తొందరపడితే ప్రభుత్వం అనేక సమస్యలను ఎదుర్కొనవలసి రావచ్చునని, ప్రాజెక్టు నివేదిక అనేక రకాల సూచనలు చేసివున్నందువల్ల ఈ సమస్యలను సంభంగా పరిష్కరించే దిశనున్నదనీ మంత్రి చెప్పారు.

"బొకారో ఉత్పత్తిని సాధించటంలో కొంత జాప్యం వున్నదంటే నేను అంగీకరిస్తాను. కనీసం వార్షిక ప్రణాళిక మొదటి సంవత్సరంలోగా రెండవ సంవత్సరంలోగాని అది ఉత్పత్తి ప్రారంభించేటట్టు చూడటం మంచిది" అన్నారు.

బొకారో మనకు అత్యంత ప్రధానమైన దటంలో సందేహం లేదంటూ అది ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడుతుందనీ, ఈ కర్మాగారానికి కావలసిన ముడిపదార్థాలలాంటి విషయాల్లో అంతర్జాతీయ అభివృద్ధి సంస్థతో చర్చలు జరిపిన నిమ్నట సంతృప్తికరమైన పరిష్కార మార్గాలను సాధించవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. అనేకమంది అమెరికన్ నిపుణులను ఇక్కడికి పంపటానికి అక్కడ ఏ.లోమంది సిబ్బంది మిగిలిపోయి ఉన్నట్టు తాను భావించటం లేదని శ్రీ నరేన్ ఘోష్‌కు మంత్రి సమాధానం చెప్పారు.

ఎంతమంది ఎంతకాలంపాటు కావలసి వచ్చేది అనేదాన్నిబట్టి ఖర్చితంగా నిర్ణయించ బడుతుందన్నారు.

'ఈ ప్రాజెక్టులో పాల్గొనటానికి అమెరికా ప్రభుత్వం యింకా ఒక నిర్ణయం చేయలేదన్న అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ డైరెక్టర్ శ్రీ డేవిడ్‌బెల్ ప్రకటన దృష్ట్యా యీ ప్రాజెక్టు చూచాయగా రద్దుకాగల అవకాశం లేమ్మనా ఉన్నదా? అని శ్రీ గురుపాదస్వామి ప్రశ్నించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం తుదినిర్ణయాలు యింకా తీసుకోలేదు. ప్రాజెక్టు నివేదికలు వాషింగ్టన్‌లోను, యిక్కడ పరిశీలనలో ఉన్నాయి. ఈ పరిశీలనల ముగిసి అమెరికా ప్రభుత్వంతో చర్చలు పూర్తి అయ్యాకనే తుదినిర్ణయాలు జరుగుతాయని. నిర్ణయాలు జరుగవచ్చేదు యీ నిర్ణయం మనకు వ్యతిరేకం కాగల అవకాశం ఎప్పుడూ ఉంది. నా ఉద్దేశంలో అలాంటి అవకాశం తక్కువ.

అమెరికా బ్రిటిష్ నాయకులతో చర్చలు

నేడో రేపో లోక్‌సభలో నెహ్రూ ప్రకటన:

టి. టి. కె. పర్యటన ఖాయం

న్యూఢిల్లీ, మే 4: అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్, బ్రిటిష్ కామన్వెల్త్ సంబంధాల మంత్రి శ్రీ డంకన్ శాండీస్, బ్రిటిష్ రక్షణ బలాల అధిపతి లార్డ్ మౌంట్‌బాటెన్‌లతో తాను జరిపిన చర్చలపై శ్రీ నెహ్రూ, సోమవారంగాని మంగళవారం గాని లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తారు.

ఈ చర్చల ఫలితంగా ఆర్థిక, రక్షణ వ్యవహారాల సమన్వయశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అమెరికా, కెనడా, బ్రిటన్ పర్యటన మొదట్లో అనుకొన్న ప్రకారం జరుగుతుందని తెలుస్తున్నది. శ్రీ కృష్ణమాచారి వచ్చే వారాంతంలోగాని మే నెలాఖర వారంలో గాని అమెరికాకు బయలుదేరుతారని అనుకుంటున్నారు.

గుమస్తావద్దనుండి రు 10,000 చోరి

మెంగుళూరు, మే 4 గురువారం ఒక వ్యక్తి నేటిఉదయం స్థానికసంస్థ గుమస్తా వద్దనుండి రు 10,000 లను దోచుకొని పోయినట్టు పోలీసులు వెల్లడిచేశారు.

గుమస్తా రు 50,000 చెక్కును డబ్బుగా మార్చినమీదట బ్యాంకు ఆవరణలో నోట్లను లెక్కపెడుతూవుండగా ఈ దొంగతనంజరిగింది.

రెండు నోట్లకట్టలను లెక్కించటం పూర్తయ్యాక ఒక వ్యక్తి గుమాస్తా వద్దకు కొన్నినోట్లను విసిరాడని గుమస్తా అంటున్నాడు. చూడగానే ఆ వ్యక్తి రు 10,000 నోట్ల కట్టను తీసుకునిపారిపోయాడని తెలుస్తున్నది.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



లార్డ్ మౌంట్‌బాటెన్ మొన్న న్యూఢిల్లీలో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌ను సందర్శించారు.

కొజ్లోవ్‌కు పక్షవాతం

రష్యా కమ్యూనిస్టు కేంద్ర కమిటీ ప్రకటన

మాస్కో, మే 4: ప్రముఖ రష్యన్ వాయుకుడు, కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి, శ్రీ ఫ్రోల్‌కొజ్లోవ్ (55 సం॥) అస్వస్థులుగా ఉన్నట్టు నేడు కేంద్ర కమిటీ పార్టీ వార్తాపత్రిక 'ప్రావ్దా'లో ప్రకటించింది.

అస్వస్థులుగాఉన్న కారణంచే శ్రీ కొజ్లోవ్ మే దినోత్సవాలలో పాల్గొనజాలరని ప్రకటన తెల్పింది. వారికి పక్షవాతం వచ్చినట్టు విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది. 1961 లో వారికి గుండెజబ్బు వచ్చినట్టు, మనూరు రెండునెలలపాటుమాస్కోలో లేరనితెలుస్తున్నది.

రాజ్‌కోట ఉపఎన్నిక ముగ్గురి మధ్య పోటీ

రాజ్‌కోట, మే 4: రాత్కాలికంగా విలబెట్టిన కాంగ్రెసు అభ్యర్థి ఉపసంహరించుకోవటంతో ఇప్పుడు రాజ్‌కోట నియోజకవర్గంనుండి లోక్‌సభకు జరిగే ఉప ఎన్నికలో ముగ్గురి మధ్య పోటీజరుగుతుంది. పోటీని ఉపసంహరించుకోవటానికి నేడే చివరితేదీ. శ్రీ యు. ఎన్. ఢేబర్ (కాం) లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామాచేసిన కారణంగా ఈ ఖాళీ ఏర్పడింది.

పోటీచేస్తున్న అభ్యర్థులు శ్రీ జోషీ జీతలాల్ హరికృష్ణ (కాం), శ్రీ భలోడి నంజీ సావిజీ (ఇం) శ్రీ మసానీ మినోకర్ (స్వ.)

శ్రీ జోషీ స్వతంత్రపార్టీ, శ్రీ మసానీ స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ భలోడి కిసాన్ సభ కార్యకర్త.

పోలింగ్ మే 26 న జరుగుతుంది.

పాక్ సుప్రీంకోర్టులో భట్టాచార్య దరఖాస్తు

ఢాకా, మే 4, ఢాకా హైకోర్టు తీర్పుపై అప్పీలు చేయడానికి ప్రత్యేకాను మతిని కోరుతూ లిఫ్టినెంట్ కలోనెల్ భట్టాచార్య పెట్టుకొన్న దరఖాస్తును పాకిస్థాన్ సుప్రీంకోర్టు అంగీకరించినట్టు ఇచట భారత దౌత్యప్రతినిధివర్గాలద్వారా తెలిసింది.

వారి దరఖాస్తుపై విన్న లాహోరులో సుప్రీంకోర్టు వివారణ జరిపింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం నూతన కార్యదర్శి శ్రీ కె. పున్నయ్య (ఎం పి.)

గృహనిర్మాణ పథకాలకు హెచ్చు కేటాయింపులు

అవసరమని పార్లమెంటు తాలూకు సంప్రతింపులసంఘం సూచన

న్యూఢిల్లీ, మే 5: గృహనిర్మాణ పథకాలకు కేటాయింపులను పెంచవలసిన అవసరకతను—కేంద్రగృహనిర్మాణ, పునరావాస, పర్కు మంత్రిత్వశాఖ తాలూకు పార్లమెంటు సంప్రతింపుల సంఘం సభ్యులు వొక్కసంకల్పంతో చారు. 1961-62 లో గృహనిర్మాణ పథకాలకు రు 13 కోట్లు కేటాయించబడివుండగా 1963-64 సంవత్సరంలో రు. 6.66 కోట్లు మాత్రమే కేటాయించబడినదని, యిలా కేటాయింపు ఏడాదికి ఏడాదికి తగ్గిస్తూ రావడంవల్ల రాష్ట్రాలలో గృహనిర్మాణ పథకాల అమలు విషయంలో అభివృద్ధికుంటుపడుతుందని, దేశంలో నివాసగృహాల సమస్య మరింత తీవ్రరూపం దాలుస్తుందని సంప్రతింపుల సంఘ సభ్యులు అందోళనను వెల్లడించారు.

సైన్యసంఘం నేడు యిక్కడ మంత్రి శ్రీ మెహర్‌చంద్‌ఖన్నా అధ్యక్షతన సమావేశమైనది. గృహనిర్మాణ, పునరావాసశాఖల మంత్రి శ్రీ ఖన్నా మాట్లాడుతూ రక్షణ వాణిజ్య కార్యక్రమాలదృష్ట్యా, గృహనిర్మాణానికి కేటాయించే మొత్తము తగ్గించబడినదని, రాష్ట్రప్రభుత్వాలుకూడా గృహనిర్మాణానికి చేసే కేటాయింపులను తగ్గించి, విధులను వేరే కార్యక్రమాలకు మళ్లించుకున్నవని చెప్పారు.

గణితశాస్త్ర ప్రవీణురాలు శకుంతలాబాయి

విదేశాలలో ప్రశంసలు

కరాచీ, మే 4: గణిత శాస్త్ర ప్రవీణురాలు కుమారి శకుంతలాబాయి అనేక సంవత్సరాల విదేశ పర్యటనానంతరము రేపు స్వదేశానికి బయలుదేరుతున్నారు. గుణకారములో మానవరూపములోవున్న యంత్రముగా పేరు పొందిన శకుంతల కొన్ని వారాలగా ఇక్కడ అంకెలలో ఆమె ప్రజ్ఞను చూపిస్తూ అనేక ప్రదర్శనములు ఇస్తున్నది. ప్రదర్శనముద్వారా వచ్చే ధనములో చాలాభాగము దానము చేస్తూ వుంటారు ఆమె.

గత 7 సంవత్సరాలనుండి ప్రపంచ పర్యటన చేసి అంకెల విషయంలో ఆమె ప్రజ్ఞతో గణిత శాస్త్రజ్ఞులను విభ్రాంతులను చేసింది.

కరాచీలో కుమారి శకుంతలకు మంచి సత్కారము లభించి అనేక పత్రికలవారిచే ఇంటర్వ్యూ చేయబడింది. బొంబాయిలో నెల్లాళ్ళు వుండి బెంగుళూరు వెడతారు.

శాంతికోసం కెనెడీ కృశ్చేవ్‌ల కృషి

ఉథాంట్ ప్రశంస

జినీవా, మే 3: అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ, రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఈ ఉభయులూ కూడా శాంతి సాధనకు అంకితమై ఉన్నారనీ, నిరాయుధీకరణ, అణ్వస్త్ర పాటవపరీక్షల నిషేధం సమాలోచనల భవితవ్యాన్నిగూర్చి తమకు ఆశాభావం కలగటానికి ఇదే ప్రధాన కారణమనీ సమితి కార్యదర్శి ఉథాంట్ నేడు ఇక్కడి విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

నిరాయుధీకరణ మహాసభలో ఎనిమిదితటస్థ రాజ్యాల ప్రతినిధులు ఉండటం, అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపట్ల ప్రజాభిప్రాయం బలపడ తూ ఉండటం తమ ఈ ఆశాభావానికి మిగతా కారణాలని ఆయన వివరించారు.

భారత-చైనా సరిహద్దు వివాదంలో ఇతరుల జోక్యాన్ని ఉభయదేశాలుకోరటం లేదు. కాబట్టి, సమితి ఆ వివాదంలో జోక్యం కల్పించుకునే ప్రసక్తేలేదని శ్రీ థాంట్ చెప్పారు.

సమితిసర్వ ప్రతినిధులసభలో జోక్యాన్ని చైనాకు సభ్యత్వం కల్పించే విషయంలో సమితే ఒక నిర్ణయానికి రానలసి ఉంటుందన్నారు. "నా అభిప్రాయాలు ఎలా ఉన్నా సర్వ ప్రతినిధిసభ ఆమోదించిన తీర్మానాలకుమించి నేను వ్యవహరించలేను."

నిరాయుధీకరణ సమస్యపై జినీవా మంతనాలలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి బోక్యం కల్పించుకోవాలన్న ఆలోచన తమకు లేనేలేదని ఆయన తెలియజేశారు.

ఐదు లాటిన్ అమెరికా దేశాలు కలిసి, తమ ఖండం "అణ్వస్త్ర విరహిత మండలం"గా పేర్కొంటూ గతవారంలో చేసిన ప్రకటనను సమితి కార్యదర్శి ప్రశంసించారు

యుగోస్లావ్-భారత్ వ్యాపార వప్పందం

న్యూఢిల్లీ, మే 4: ఉభయదేశాల మధ్య వ్యాపారాభివృద్ధికి నేడు యుగోస్లావియా, భారతదేశాలు వంచవర్ష వ్యాపార ఒప్పందంపై సంతకాలు చేసుకొన్నాయి. 1966 ఆఖరు నాటికి అనగా ఒప్పందంలోని తొలి మూడేళ్ళలో ఉభయదేశాల వ్యాపారాన్నే ప్రస్తుతం రు 30 కోట్లనుండి సుమారు రు 50 కోట్లకు పెంచటానికి ఈ వప్పందం ఉద్దేశిస్తున్నది.

27 గురు భారత ఖైదీల విడుదల

ప్రత్యేక విమానంలో కలకత్తాకు ఆగమనం

న్యూఢిల్లీ, మే 4: కున్మింగ్‌వద్ద నేడు విడుదలచేయబడిన 27 గురు భారత సైనికోద్యోగులను ఒక ప్రత్యేక విమానంలో భారతదేశానికి తీసుకొనివచ్చినట్టు విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

సీఫా పోరాటంలో చైనీయులచే పట్టుబడిన ఈ భారత సైనికోద్యోగుల్లో నత్తమ భారత పటాలం మూడో సేనాని బ్రిగేడియర్ జె. పి. దాళీగూడా ఉన్నారు. ఈ 27 గురు భారత సైనికోద్యోగులను తీసుకొని ఈ విమానం నేటి అపరాహ్ణసమయానికి కలకత్తాకు చేరుకొన్నది. కున్మింగ్‌వద్ద భారతికి భారతరెడ్ క్రాస్ అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎస్. అహ్మదాలియా స్వాగతం చెప్పారు.

పశ్చిమ ఆస్ట్రేలియాకు తుఫాను తాకిడి

10 మంది మరణం 29 మందికి గాయాలు

ఆర్మిడ్స్, మే 4: పశ్చిమ ఆస్ట్రేలియాలోని నుస్కారా పట్టణం నేడు తుఫాను తాకిడికి లోనయ్యింది. కనీసం 10 మంది మరణించి వుంటారని, 29 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు వెల్లడిచేశారు. ఈ పట్టణ జనాభా సుమారు 50,000 తుఫాను సుమారు గంట సేపు విజృంభించింది. తుఫాను బాధితులకు సహాయపడటానికి ఆస్ట్రేలియా సేనలు అచటకు వెళ్ళాయి.

ఈలోగా నేటి ఉదయం ఆరబ్‌రిపబ్లిక్ అధ్యక్షుడు, శ్రీ నాసర్ ఇచటకు రావటంతో వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. అందులో 34 మంది గాయపడినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రసముద్ర తీరానికి దాపున అనేక పర్వతశ్రేణులు

హిందూమహాసముద్రాన్ని శోధిస్తున్న అమెరికన్ నౌకాబృందం పరిశోధన

మద్రాసు, మే 4: హిందూమహాసముద్రములో పరిశోధనలు సల్పుతున్న అమెరికన్‌నౌక 'ఆంటన్ బ్రూన్' తాలూకు ప్రధానశాస్త్రజ్ఞుడు డా. యూజెన్ సి. లాఫాండ్ ఆంధ్రసముద్ర తీరానికి దూరంగా పెక్కు కొండలోయలు బైటపడ్డాయని అందులో ఒకటి వాలేరుకు పడమరగా ఉన్నదని రెండు దానికి ఉత్తరంగా ఉన్నాయని నిన్న ఇచ్చట వెల్లడిచేశారు.

దక్షిణంగావున్న కొండలోయ చాలా ఏటవాలుగా ఉన్నదని అడుగుభాగం గుండ్రంగా వున్నదని వారు తెల్పారు. అన్నిటిలోనూ విశ్వవిద్యాలయ సమీపంగావున్న ఈ కొండలోయకు ఆంధ్ర కొండలోయ అని నామకరణం చేయాలని సంకల్పించినట్లు వారు చెప్పారు. భారతదేశంలో తొలిసారిగా ఈ విశ్వవిద్యాలయంలోనే ఆధునిక సముద్రగర్భశాస్త్రం ప్రవేశపెట్టబడింది.

అమెరికన్ నౌక నేడు మద్రాసును చేరుకున్నది. ఉత్తరంగా ఉన్న కొండలోయలు ఇంగ్లీష్ అక్షరం 'V' ఆకారంలో ఉన్నాయని అందులో మొదటిదాని అడుగుభాగం 400 మీటర్లు వెడల్పున ఉన్నదని డా. లాఫాండ్ తెల్పారు. దీనికి భూగర్భ శాస్త్రవేత్తగా అంతర్జాతీయ ఖ్యాతిని గడించిన ప్రొ. పి. మహాదేవన్ పేరిట నామకరణం చేయదలిచారు. రెండవ కొండ లోయకు కీర్తిశేషులైన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని పేరిట కృష్ణా కొండలోయ అని పేరు పెట్టదలిచారు.

పరిశోధనకు బయల్దేరిన ఈ మొదటి బృందం పరిశోధన యింకా పూర్తి కావప్పటికీ సముద్రగర్భం గూర్చి చాలా కొత్త సంగతులు బైటపడ్డాయని డా. లాఫాండ్ తెల్పారు.

యునెస్కో, విజ్ఞానశాస్త్ర సమస్యల అంతర్జాతీయ సంఘం సమిష్టిగా 1961 లో ఈ పరిశోధనను ఏర్పాటు చేశాయి. 1965 వరకు పరిశోధన సాగుతుంది. 25 రాజ్యాలకు చెందిన 45 పరిశోధక నౌకలు ఇందులో పాల్గొంటున్నాయి.

కాబ్రిల్లోలో ఒక మెరైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జీవశాస్త్ర సమస్యల పరిశీలనకు హిందూమహాసముద్రం ప్రాంతాల పరిశీలనకు హిందూమహాసముద్రంలో రెండేళ్ళపాటు ఒక ప్రయోగ నౌకను నడపటానికి ఈ ప్రాజెక్టు సంకల్పిస్తున్నది.

సర్పావరం భూమి తనఖాబ్యాంకు ఎన్నికలు

సర్పావరం, మే 3: స్థానిక భూమి తనఖాబ్యాంకు అధ్యక్షుడుగా శ్రీ చేగొండి హరిరామజోగయ్య, ఉపాధ్యక్షుడుగా శ్రీ శిష్ట్లా పెద్దయ్య ఎన్నికయ్యారు. శ్రీయుతులు పెద్దాత్తి సత్యనారాయణ (కోశాధికారి), ఎన్. ఆర్. కె. రామానుజ రాజబహదూర్, కె. చిన చిన సత్యనారాయణ, పీనూరి గంగాధర్, నెక్కంటి కేశయ్య, చోడిశెట్టి సూర్యారావు, ఎం. చినవీరిరెడ్డిగార్లు డైరెక్టర్లుగాను ఎన్నికయినారు. (స్వ. వి.)

గుంటక్రింది పలెలో వీధి విద్యుత్ దీపాలు

మంత్రి శ్రీ బలరామరెడ్డిచే ప్రారంభోత్సవం

కాళహస్తి, మే 3: కాళహస్తి పంచాయతీ సమితికి చెందిన గుంటక్రింది పల్లెలో పంచాయతీవారు ఏర్పాటుచేసిన వీధి విద్యుద్దీపాలకు, ప్రాథమిక పాఠశాలకు గత మంగళవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖా మాత్యులు శ్రీ ఎ. బలరామిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ ఆర్. నాథమునిరెడ్డి (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షత వహించారు.

మంత్రిగారు కాళహస్తినుండి శ్రీ నాథమునిరెడ్డి, శ్రీ ఆదికేశవులు నాయుడు రాగానే, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బి. వి. నారాయణరెడ్డి పూలమాలలువేసి స్వాగతం చెప్పారు. కాళహస్తినుండి బస్సురూటు వేయబోమని, బోడకాళ్లు, మలేరియా జబ్బుల నివారణకు తమ గ్రామంలో ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేయించవలసినదిగాను కోరుతూ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ నారాయణరెడ్డి మంత్రిగారిపై సన్మాన పత్రం సమర్పించారు. మంత్రి శ్రీ బలరామరెడ్డి సమాధానమిస్తూ, సన్మానపత్రంలో కోర్కెలను వీలున్నంతవరకు తీర్చగలమన్నారు. కిట్టెల విషయంలో 10 గ్రామాలకొక అడవిచ్చి, సహకారపద్ధతిలో ఆ గ్రామస్థులు పర్మిట్లు తీసుకొన్న కిట్టెలు తీసుకొనుటకు వీలుగువన్నారు. మంత్రిగార్కి పంచాయతీఅధ్యక్షుడునిందుచేశారు. (స్వ. వి.)

కామన్వెల్తు సహకారానికి పదిఅంశాల పథకం

బ్రిటిష్‌కార్మికనాయకుడు హెరాల్డ్ విల్సన్ సూచన

సీహాం, ఉత్తర ఇంగ్లండ్, మే 4: కామన్వెల్త్ రాజ్యాల పరస్పర సహకారానికి బ్రిటిష్ కార్మికపక్ష నాయకుడు, శ్రీ హెరాల్డ్ విల్సన్ నేడు 10 అంశాల పథకాన్ని సూచించారు.

లండన్‌లో వచ్చే వారం కామన్వెల్త్ వ్యాపార మంత్రులు సమావేశ మవుతున్నారు. సమావేశం ఎజెండాగా వారీ పథకాన్ని సూచించారు. ఇచట జరగనున్న ఒక రాజకీయ సమావేశంలో ప్రవేశపెట్టటానికి తయారుచేసిన ప్రసంగంలో ఈ పథకం తెల్పబడింది.

శ్రీ విల్సన్ పథకం ఈ క్రింది సూచనలను ఇస్తున్నది:

(1) కామన్వెల్త్ రాజ్యాల అభివృద్ధి, నాటా పెట్టుబడి కార్యక్రమాల నిర్వహణకు వరుసవారీగా సమావేశాలు జరగాలి. రక్షణ కార్యక్రమాల్లో అమెరికా కోరుతున్న విధంగానే వప్పందాలను చేసుకోవటంలో ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలని బ్రిటన్ కోరాలి.

(2) అందుకు ప్రతిఫలంగా బ్రిటన్ కామన్వెల్త్ రాజ్యాల ప్రాథమిక సరకులకు ధరలు గిట్టుబాటయ్యే మార్కెట్టులను చూపించాలి.

(3) కామన్వెల్తు అవసరాలకు తగినంత ఉత్పత్తి లేని బ్రిటిష్ పరిశ్రమలను విస్తరించాలి.

(4) బ్రిటిషు కామన్వెల్త్ ప్రపంచ సరకుల వప్పందాలను చేసుకోవాలి. ఆహార నిల్వలను ఆహార కొరత ఉన్న రాజ్యాలకు పంపటానికి ఏర్పాట్లు చేయాలి.

(5) అభివృద్ధి చెందుతున్న రాజ్యాల అవసరాలకు ప్రత్యేక ప్రాధాన్యత [illegible] ప్రపంచ వ్యాపార-అభివృద్ధికి అమెరికా, తటితర రాజ్యాలతో చేరి బ్రిటన్ పూనుకోవాలి.

(6) ఉన్నత విద్యాభ్యాసానికి కామన్వెల్త్ రాజ్యాలు ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవాలి.

(7) కామన్వెల్తు రాజ్యాలు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన సమాచారాన్ని సరఫరాకు పూర్తిగా అందజేసుకోవటానికి ఏర్పాట్లు చేయాలి.

(9) బడుగు రాజ్యాల అభివృద్ధికి కామన్వెల్తు ఒక పథకాన్ని నిర్వహించాలి. ఈ పథకంక్రింద అభివృద్ధి చెందిన ప్రతి రాజ్యంలోని పట్టణాలు, క్రైస్తవ దేవాలయాలు, వప్పందం సంస్థలు బడుగు దేశాలలోని పట్టణాలు గ్రామాల బాధ్యతను వహించి వాటికి పారిశ్రామిక, వ్యవసాయక పరికరాలనిచ్చి, పాఠశాలలు, ఆస్పత్రి భవనాలను నిర్మించి సిబ్బందిని ఏర్పాటుచేసి సాయపడాలి,

(9) కామన్వెల్తులో పనిచేసే వారికి ఫించను ఉండాలి.

(10) కామన్వెల్తు, ఆర్థిక, సాంఘికాభివృద్ధికి సహాయపడుతున్న యువజనుల ఉత్సాహాన్ని పెంపొందించాలి.

ప్రపంచ ఆరోగ్య మహాసభ

న్యూఢిల్లీ, మే 4: కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుబ్బరాయన్ మే 7 న జెనీవాలో జరిగే 16 వ ప్రపంచ ఆరోగ్య మహాసభకు వెళ్లే భారత ప్రతినిధివర్గానికి నాయకత్వము వహిస్తారు.

ఈ ప్రతినిధివర్గములో డాక్టర్ కె. నాగప్ప అల్వా (మైసూరు ఆరోగ్యమంత్రి) మదరాస్ నిత్యవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎ. యల్. మొదలియార్, ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ యం. ఎస్. భర్గ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ యస్. జంగర్‌వాలా ఇతర సభ్యులుగా వున్నారు.

కలకత్తా రైల్వే సర్వీస్ కమీషన్ పరీక్ష ఫలితాలు

కలకత్తా, మే 3: కలకత్తా రైల్వే సర్వీసు కమీషన్‌వారు గతమాసం ఎ.క్జి.ల్ ఫారమ్ 'బి', అసిస్టెంట్ ఫారమ్ 'ఏ' ఉద్యోగాలకు అభ్యర్థుల ఎన్నిక నిమిత్తము జరిగిన పరీక్షలో (ప్రతిభను పూర్వకంగా క్రిందివారు ఎన్నుకోబడ్డారు:

వరుసగా ఎన్నికైన అభ్యర్థి పేరు క్రమసంఖ్య వివరాలు: బి. వి. ఎ. కృష్ణమూర్తి—42, అంజన్‌ముఖర్జీ—25; రామ్‌బాన్ వారాయణరావు గింధేవార్-53; షేక్‌నిజాముద్దీన్—26; మురళీ మనోహర్ ప్రసాద్-36; పి. కుమార్ ముఖోపాధ్యాయ్-34; వి. హనుమంతరావు-51; వేద ప్రకాశ్‌భనాట్-58; బి. కె. సుబ్రహ్మణ్యస్వామి-38; కున్నూర్ణ పూడి పాపమంతరావు-22.

దిగువ సీలేరు ప్రాజక్టు

అంచనాలు సిద్ధం: ప్రపంచ బ్యాంకును అప్పు అడగాలని ఉద్దేశ్యం

హైదరాబాద్, మే 4: 'దిగువ సీలేరు ప్రాజక్టు నిర్మాణానికి 28 కోట్లరూపాయలు అవుతుందని అంచనాలు తయారు అయినవి. ఇందువల్ల 450 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ మొత్తము ప్రపంచ బ్యాంకునుంచి అప్పుగా వీలైతే తీసుకోవాలని ప్రభుత్వము అనుకుంటున్నది. త్వరలోనే ఈ నివేదిక కేంద్రజలవిద్యుత్ సంఘానికి పోతుంది' అని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఆంధ్ర పత్రిక ప్రతినిధికి చెప్పారు.

ప్రభుత్వ ప్రాజక్టులశాఖ కార్యదర్శి శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ రెండు రోజుల పాటు దిగువ సీలేరు ప్రాజక్టుప్రాంతాన్ని చీఫ్ ఇంజనీరు శ్రీనివాసరావుతో చూచివచ్చారు. ప్రభుత్వానికి వారు ఒక నివేదికను సమర్పిస్తారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమీ సభ్యులఎన్నిక

కార్యవర్గం తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 3: ఆంధ్రప్రదేశ్ సంగీత అకాడమీలోని సభ్యుల పదవీకాలపరిమితి వచ్చే డిశంబరు 12 వ తేదీతో అంతంకాబోతున్నదున, అకాడమీ అనుబంధసంస్థలనుండి ఏడుగురు సభ్యులను ఎన్నుకోవలసిన 30 మంది ప్రతినిధులను ఎంచుకునే పద్ధతిని విశదీకరించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ అకాడమీ కార్యవర్గం గత ఆదివారంనాడు యిక్కడ జరిపిన సమావేశంలో తీర్మానించింది. సమావేశానికి శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు అధ్యక్షత వహించారు.

శ్రీ సాంఘి వెంకటామయ్య కృతులను ప్రచురించే విషయంలో తమ పూర్వ విధానాన్ని పునఃపరిశీలించవలసిన అవసరంలేదని కార్యవర్గం నిశ్చయించింది.

కుష్ఠువుల డాక్టర్ గారి రాక!!!

మా డాక్టర్‌గారగు వైద్యశ్రీ గ్రంథేరఘురామగుప్తగారు యీ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు.

రాజమండ్రి, వాల్తేరు, బర్హంపురం (ఒరిస్సా), హనుమకొండ, హైదరాబాదు, మహబూబ్‌నగర్, ఆదోని, అనంతపురం పట్టణములకు రాక!!!

7-5-63 మంగళవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
హనుమాన్ టాకీస్, రాజమండ్రి

9-5-63 గురువారము ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
రోజా క్వార్టర్సు, అల్లిపురంజంక్షన్, వాల్తేరు

10-5-63 శుక్రవారము వగలు 1 గం. నుండి సా॥ 5 గం. వరకు
జి. జి. వి. శెట్టిగారి సత్రం, రైల్వేస్టేషన్‌వద్ద బరంపురం(ఒరిస్సా)

12-5-63 ఆదివారము ఉ॥ 8 గం. నుండి సా॥ 5 గం. వరకు
యూనిక్ లాడ్జింగ్, (బస్ స్టాండులో) హనుమకొండ

13-5-63 సోమవారము వగలు 2 గం. నుండి
14-5-63 మంగళవారము వగలు 12 గం. వరకు
రూం నెం. 17, శంకర్‌షేర్ హోటల్, అఫ్‌జల్‌గంజ్ గౌలిగూడ చమన్ దగ్గర హైదరాబాదు

15-5-63 బుధవారము ఉ॥ 8 గం. నుండి సా॥ 4 గం. వరకు
న్యూ గణేశ్ పిలాస్ లాడ్జింగ్, మహబూబ్‌నగర్

16-5-63 గురువారము వగలు 12 గం. నుండి సా॥ 5 గం. వరకు
కేరళ కేఫ్ లాడ్జింగ్, ఆదవాని

17-5-63 శుక్రవారము వగలు 12 గం. నుండి సా॥ 5 గం. వరకు
శాంతినివాస్ రిసైడింగ్ రూమ్స్ అనంతపురం

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంధులు, పక్షవాయువు, బోదలు, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి.బి. దయాబెటిస్(చక్కెరవ్యాధి), నపుంసకత్వము, సుఖవ్యాధులు, పరిణామ

గుంటూరు జిల్లాలో రోడ్ల అభివృద్ధి

రు 20 లక్షలు కేటాయింపు మంత్రి వెల్లడి

చీరాల, ఏప్రిల్ 30 : గుంటూరు జిల్లాలో రోడ్ల అభివృద్ధికిగాను రు. 20 లక్షలు కేటాయించబడినదని, రాష్ట్ర రహదార్ల మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలభాన్ నిన్న ఇక్కడ జరిగిన వాడరేవు రేవు అభివృద్ధి సంఘ సమావేశంలో వెల్లడించారు. మూడవ ప్రణాళికా కాలంలో, గుంటూరు జిల్లాలో ఏ ఒక్క రేవు అభివృద్ధికి కూడా కేటాయింపు చేయనందుకు ఆయన విచారాన్ని వెల్లడించారు. వాడరేవును అభివృద్ధి పరచవలసిన అగత్యము వాస్తవమేనని అంగీకరించారు.

ఈ సమావేశానికి శ్రీ ఓ. భాస్కరరావు అధ్యక్షత వహించారు. రేవు అభివృద్ధి సంఘంవారు స్వాగత పత్రాన్ని, చీరాల పౌర సౌకర్యాల సేవా సంఘం, సాంస్కృతిక సంఘం, తదితర వాణిజ్య సంఘాలు, చీరాల, నేటిపాలెం, మాస్టర్ వీవర్స్ సంఘాలవారు విజ్ఞాపన పత్రాలను మంత్రిగార్కి సమర్పించారు. శ్రీ భాస్కరరావు, శ్రీ ఏకా ఆంజనేయులులార్లు మాట్లాడుతూ, పొగాకు వాణిజ్యాభివృద్ధికి వీలుగా విదేశాలైన రొడీషియా, థాయిలండ్‌ల పోటీని ఎదుర్కొనడంలో వాడ రేవు ప్రాముఖ్యతను వివరించారు. వాడరేవు రేవుమొదటినుంచి ఉంటున్నదిగనుక, దానికి ప్రత్యామ్నాయంగా సూర్యలంకను సూచించడంలో వివేకమేమీలేదని శ్రీ ఏకా ఆంజనేయులు అన్నారు.

ఆ తర్వాత మంత్రిగారు వీర రాఘవపేటలోని మసీదును సందర్శించారు. అక్కడ వారికి మసీదు సంఘం అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మొహమ్మద్, కార్యదర్శి శ్రీ ఎస్. అబాసిద్‌గార్లు స్వాగత మిచ్చారు. శ్రీ కె. కోటయ్య మంత్రిగారిని కలుసుకొని, రేవు చరిత్రను, రేవు అభివృద్ధికిగల అవకాశాలను వివరించారు.

చిన్నగంజాంలో మంత్రిగారికి స్థానిక పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి. శ్రీరాముల పౌర సన్మానం జరిపారు.

దేశ వ్యవహారాలపట్ల శ్రీబూర్గుల అసంతృప్తి

బందరు పురపాలక సన్మాన సభలో వివరణ

బందరు, ఏప్రిల్ 30 : "మంత్రి, ముఖ్యమంత్రి, గవర్నరుగా పని చేసిన అనుభవంతో దేశ వ్యవహారాలను పరిశీలించినప్పుడు మనకుకు కొంత బాధ కలుగుతున్నది. మనం ఇంకా పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతులకు అలవాటు కాలేదు. ఇందుకు సంబంధించిన అవకాశాలు, బాధ్యత గుర్తించి వ్యవహరించుకోవాలి" అని డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు బందరు పురపాలక సంఘం సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానం చెబుతూ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవి శ్రీ కాశీ కృష్ణాచార్యులకు కూడా పురపాలక సంఘంవారు సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ కృష్ణాచార్య, శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారు పురపాలక సంఘ భవనంవద్దకు రాగానే, వారికి పూర్ణ కుంభంతో స్వాగతమిచ్చి, వేదికవద్దకు తీసుకువచ్చారు. పార్థనానంతరం పురపాలక అధ్యక్షులు శ్రీ సన్నాల వేణుగోపాలరావు స్వాగతపత్రం చదివి సమర్పించారు. సభానంతరం వందన సమర్పణ చేశారు.

డాక్టర్ రామకృష్ణరావు తమ ప్రసంగంలో ప్రభుత్వంలో ఏవో కొన్ని తప్పిదాలు జరిగినా, ప్రజలపై విశ్వాసం ఉండడంవల్ల ప్రజా ప్రతినిధులు ముందు, ముందు బాధ్యత గుర్తించి పని చేసుకోగలరన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశంలో అభ్యుదయికి పంచవర్ష పణాళికల ద్వారా కృషి జరుగుతున్నదని పరిపాలనా వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత సన్నిహితమవుతున్నదన్నారు. అయితే ప్రజాస్వామ్య పద్ధతుల ఆర్థికృతవికేంద్రీకరణలో కొన్ని లోపాలు కలవని, ఇంకా కొంత వికేంద్రీకరణచేస్తే బాగుండునని తలంచే ఉందని కొందరు దీనిని శంకిస్తున్నారని అంటూ, సంస్కరణలన్నీ ఏకకాలంలో మారికొన్ని కొత్త సమస్యలు ఉద్భవిస్తాయని గుర్తుంచుకోవాలన్నారు. పంచాయతీరాజ్ లో కొన్ని లోపాలు కానవస్తున్నాయంటూ నిజాయితీపై, ఆధారపడే సంస్థలు సరిగా కర్తవ్యం నిర్వహించేటట్టు చూసే అధికారం అనేది అధికారులపైన అనధికారులపైన సమానంగా ఉందన్నారు. ఈ సంస్థలకు ఆర్థిక స్థితిమత కలిగించడం ప్రభుత్వ విధి కాగలదన్నారు. శ్రీ కాశీ కృష్ణమాచార్యులవారు సమాధానమిస్తూ, ప్రాచీన విజ్ఞానం, భాషా సమస్యలను గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:

"మన ప్రాచీన విజ్ఞానం గురించి తెలుసుకొనవలెనంటే సంస్కృత భాషతప్ప, దారి వల్ల సాధ్యంకాదు. మనం సంస్కృత భాషనమరిపోవటంవల్ల ఈ తరంలో పిన్నలు, పెద్దలు కూడా మామూలు పదాలను సరిగా ఉచ్చరించలేకపోవటం జరుగుతున్నది. భారతీయులరినిని విడనాడటం మాతృహన్యం విడనాడటంగా భావిస్తాను. పాశ్చాత్య భాషవల్ల మనం కలుషితమైనా, ఎంతోలాభం కూడా పొందాము. అందుచేత, దానిని విసర్జించమని నేను కోరను. ప్రతి భారతీయుడు సంస్కృతం విధిగా నేర్చుకోవాలన్నదే నా ఆశయం.

మద్రాస్, మే 3 : 60 సంవత్సరాల నిండకుండా ఆరోగ్యవంతులుగా ఉంటూ, రిటైరుఅయిన సెకండరీ, హయ్యర్‌గ్రేడ్ ఉపాధ్యాయులను 1963—64 విద్యా సంవత్సరమునకు స్థానిక సంస్థలకు చెందిన ఎలిమెంటరీ పాఠశాలల్లోనియమించవచ్చని విద్యాశాఖ డైరెక్టరు ఉత్తర్వు ఇచ్చారు.



మద్రాసులోని అమెరికన్ కాన్సులో జనరల్ డా॥ ఆల్బర్ట్ బార్‌న్స్ ఫ్రాంక్లిన్ ఏప్రిల్ 26-న మద్రాసు రాజభవనంలో రాష్ట్రగవర్నర్ శ్రీ గిరిని సందర్శించారు.

ప్రతి రాష్ట్రానికీ ఒక సాయం కళాశాల

కేంద్రప్రభుత్వ నిర్ణయం: డా॥ శ్రీమాలి వెల్లడి

ఇండోర్, మే 3 మామూలు కళాశాలకు పోజరుకాలేని విద్యార్థులు సౌకర్యంకోసం ప్రతి రాష్ట్రంలోనూ ఒక సాయంత్రపు కళాశాల ఏర్పాటుచెయ్యాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించినట్టు కేంద్ర విద్యామంత్రి డా. కె. ఎల్. శ్రీమాలి నేడు ఇక్కడ ప్రకటించారు.

కరస్పాండెన్స్‌ద్వారా కళాశాల విద్య అభివృద్ధి చేసే విషయంలో ప్రభుత్వం ఢిల్లీ విశ్వవిద్యాలయంతో ఇదివరకే ఒక అంగీకారానికివచ్చిందనీ దీని ఫలితంగా కళాశాలకు పోజరుకాలేని మెట్రిక్యులేట్స్ కళాశాలకు వెళ్ళవలసిన అవసరం లేకుండనే డిగ్రీలు పొందగల సదుపాయం ఏర్పడిందనీ ఆయన చెప్పారు.

కేంద్రప్రభుత్వం ఇళ్ళకు నెలకొల్పిన కార్మికుల విద్యాసంస్థ బహుమతి ప్రదానోత్సవం మాట్లాడుతూ కేంద్రమంత్రి ఈవిషయాలు తెలియజేశారు.

దేశంలో ప్రాథమిక విద్యావిధానం విఫలం కావడానికి ప్రధాన కారణం మంచి ఉపాధ్యాయులు తగినంతమంది లేకపోవటమేనని డా॥ శ్రీమాలి విమానాశ్రయంవద్ద విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ప్రాథమిక విద్యాకార్యక్రమాన్ని విజయవంతంగా అమలుజరిపేందుకు శక్తిగలయిన ఉపాధ్యాయులదళాన్ని సృష్టించడానికి ప్రభుత్వం కొన్నిచర్యలు తీసుకొంటోందని వెల్లడించారు. ప్రాథమికవిద్యకు అనుకూలంగా ఉపాధ్యాయ శిక్షణకళాశాలను పునర్వ్యవస్థీకరించే పథకం పిటలో ముఖ్యమైనదిగా ఆయన వివరించారు.

కె. సి. పి. లో రక్షణ పరికరాల ఉత్పత్తి

ప్రాథమిక ఏర్పాట్లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 30 : పర్వతాలలో యుద్ధం చేయడానికి అవసరమైన రక్షణ పరికరాలను ఉత్పత్తిని తమ ఫ్యాక్టరీలో త్వరలోనే ప్రారంభించనున్నట్లు కె. సి. పి. ఫ్యాక్టరీ కార్యదర్శి శ్రీ కె. సీతా రామారావు నిన్న ఉయ్యూరు ఫ్యాక్టరీ ఆవరణలో జరిగిన సభలో మాట్లాడుతూ వెల్లడించారు. ఇందుకు అవసరమైన ప్రాథమిక కార్యకలాపాలన్నీ పూర్తి అయ్యాయనీ, ఉత్పత్తి ప్రారంభించడానికి ప్రభుత్వ అనుమతికోసం నిరీక్షిస్తున్నామనీ ఆయన తెలిపారు.

కె. సి. పి. ఫ్యాక్టరీ తరపున జవానులకు మిఠాయిలను బహూకరిస్తున్న సందర్భంలో ఈ సభ జరిగింది. ఈ బహుమానాన్ని కృష్ణాజిల్లా రక్షణ నిధి సంఘం అధ్యక్షుడు కలెక్టరు అయిన శ్రీ ఎస్. ఎ. కరీంకు అందజేశారు.

వచ్చే రెండు వారాలలోను మరో రెండు దఫాలుగా కూడ ఈ ఫ్యాక్టరీవారు మిఠాయిలను బహూకరించదలిచారు. ఈ మూడు దఫాలుగాను ఇచ్చే మిఠాయిల ఖరీదు రు. 30 వేలు ఉంటుంది. ఈ మిఠాయిలను ఇస్తామని ఇలాకాలంక్రితం వాగ్దానం ఇచ్చినా, ఎక్కడ అప్పగించాలన్నది తేలనందున ఆలస్యమైందనీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంనుంచి వచ్చిన లేఖనుబట్టి వీటిని మద్రాసులోని సైనికాధికారులకు అప్పగిస్తారని శ్రీ సీతారామారావు తెలిపారు. కె. సి. పి. దాని సోదర సంస్థ అయిన ఆంధ్ర సిమెంట్స్ మద్రాసు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల రక్షణ నిధులకు చెరొక లక్ష రూపాయిలను, జైపూర్ సుగర్స్ ఒరిస్సా ముఖ్యమంత్రికి రు. 20 వేలు రక్షణ నిధిగా ఇచ్చినట్లు ఆయన చెప్పారు.

సభకు శాసన సభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం మాట్లాడుతూ, ఈ మిఠాయిలవల్ల మన సైనికులు కొద్దిసేపయినా తమ కష్టాన్ని మరచి, సంతోషంగా ఉండగలరంటూ, ఇందుకు సహాయపడిన ఫ్యాక్టరీని అభినందించారు.

శ్రీ కరీం బహుమతిని స్వీకరిస్తూ, రాష్ట్రంలో ఇలాటి బహుమానం ఇవ్వడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు. రక్షణ నిధికి విరివిగా విరాళాల నిచ్చినందుకు సంస్థలను అభినందించారు. ఉద్యోగుల తరపున శ్రీ కృష్ణప్రసాద్ వందన సమర్పణ చేస్తూ, అత్యవసర పరిస్థితిలో దేశ క్షేమంకోసం తాము కష్టించి పని చేయుస్తామని సంపూర్ణ ఇచ్చారు.

గో. రా. షష్టిపూర్తి ఉత్సవం

విజయవాడ, ఏప్రిల్ 30 : వచ్చే నవంబరు 15 వ తేదీన శ్రీ గోపరాజు రామచంద్రరావు (గోరా) షష్టి పూర్తి ఉత్సవం చేయడానికి ఇక్కడ ఒక సంఘం ఏర్పాటు అయింది. దీనిలో శ్రీయుతులు ఎల్. చిరంజీవిరావు, అయ్యంకి వెంకట రమణయ్య, వార్ల వెంకటేశ్వరరావు, ఎన్. వెంకటేశ్వరరావు, ఎం. బూధర్, కంభంపాటి సత్యనారాయణ (సినియర్), మహమ్మద్ యూసిస్, పి. డేనియల్, లోనాడ సూర్యప్రకాశరావు, జె. నాగేశ్వరరావు, కె. లక్ష్మణ్, పి. శేషయ్య సభ్యులు.

తణుకు క్లబ్ వార్షికోత్సవం

తణుకు, మే 1 : స్థానిక క్లబ్ 30 వ వార్షికోత్సవం గత ఆదివారం రిటైర్డు డి. ఎస్. పి. శ్రీ బి. రామకృష్ణయ్య అధ్యక్షతన వైభవంగా జరిగినది. కార్యదర్శి నివేదిక సమర్పించిన తరువాత శ్రీ డి. లక్ష్మి సోమయాజులు "వేదాంతము—శాస్త్రము" అన్న విషయంపై ఉపన్యసించారు. ఆటల పోటీలలో గెలుపొందిన క్లబ్ సభ్యులకు సభాధ్యక్షుడు బహుమతులు ప్రదానం చేశారు. ఆ తరువాత "ఇంటి దొంగలు" అనే నాటకం ప్రదర్శించబడింది. (స్వ. వి.)

కోవెలకుంట్ల సమితి

ఏక గ్రీవంగా అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నిక

కోవెలకుంట, ఏప్రిల్ 30: కోవెలకుంట్ల పంచాయతీ సమితికి జరిగిన అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలలో ఉయ్యూరివాడ పంచాయతీ అధ్యక్షులు శ్రీ బి. రామకృష్ణారెడ్డిగారు సమితి అధ్యక్షులుగనను, భీమునిపాడు పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఏ. వెంకటసుబ్బారెడ్డిగారు సమితి ఉపాధ్యక్షులుగనను ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు. ఈ అధ్యక్షుని ఎన్నిక కార్యక్రమము నంద్యాల రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ సి. లక్ష్మణరావు అధ్యక్షతన ఇచ్చటి బి. డి. వో. ఆఫీసులో జరిగింది. అధ్యక్షుని ఎన్నికకు మునుపు సమితి కో—ఆప్టు చేసుకొనబడిన ఆరుగురు సభ్యుల పేర్లను శ్రీ సి. లక్ష్మణరావుగారు ప్రకటించారు. ఎన్నికైనవారు (1) యం. పి. వి. సుబ్బారెడ్డి, (2) కె. అయ్యపురెడ్డి, (3) ఆర్. సౌమ్యామ్మ, (4) ఆర్. పెద్ద లక్ష్మమ్మ, (5) యం. పెద్ద సుబ్బన్న, (6) ఏ. చిన్న వెంకట చలమయ్యగారు. తర్వాత హాజరైన సభ్యులు ప్రమాణ స్వీకారము చేశారు. పిమ్మట అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక పోటీ లేకుండా జరిగింది. పోటీ లేకుండ ఈ ఎన్నికలు జరుగుటకు ముఖ్య కారకులు ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభాధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు.

పోటీ లేకుండా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షుల గౌరవార్థమై శ్రీ డి. వి. సుబ్బారెడ్డిగారు సాయంత్రము తేనీటి విందు చేశారు. ఈ సందర్భమున జరిగిన సభకు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు (ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకరు) అధ్యక్షత వహించారు.

కడప జిల్లాలోని గ్రామదానం గ్రామాల అభివృద్ధిని గూర్చి సర్వోదయ ప్రకటన

ఇందూరు, మే 3 కడప జిల్లాలో గ్రామదానం క్రింద అభిందిన 532 గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమైనవనీ, సర్వోదయవారు నేడు ఒక ప్రకటన చేశారు

ఇందులో ఒక 52 గ్రామాలలో బ్రిటన్‌లోని 'క్షామ నివారణ సంస్థ' సహాయం చేసిన డబ్బుతో పనులు జరుగుతున్నట్లు ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఒక 97 గ్రామాలలో పమిస్టి సహకార వ్యవసాయ సేద్యం అమలు జరుపబడింది. 672 ఎకరాలకు స్థిరంగా కొత్త నేలలు సాగులోకి తీసుకొని రాబడినాయి.

నూతులు త్రవ్వడం, రోడ్లు వేయడం, కొత్త భూములు సాగులోకి తేవడం మొదలైన పనులు మరో 115 గ్రామాలలో అమలు జరుగుతున్నాయి.

381 గ్రామాలలో పథకాలు విద్యా సౌకర్యాలు కల్పింపబడినాయి.

సమితి విద్యా వైజ్ఞానిక సంస్థ కార్యవర్గ సమావేశం

పారిస్‌కు ఇందిరాగాంధీ ప్రయాణం

న్యూఢిల్లీ, మే 4: సమితి విద్యా, వైజ్ఞానికసంస్థ కార్యనిర్వహణ మండలి సమావేశములో పాల్గొనుటకుగాను శ్రీమతి ఇందిరా గాంధీ రేపు బయలుదేరి పారిస్ వెడుతున్నారు.

జెనీవా సహాయ సభ వచ్చేడ్రస్యా బడుగు దేశాలకు శాస్త్ర, సాంకేతిక విజ్ఞానము సమకూర్చుటలో సమితి విద్యా, వైజ్ఞానికసమితి కర్తవ్యము కార్యనిర్వహణము ముందు ప్రధాన చర్చనీయాంశముగా వున్నది, శ్రీమతి ఇందిరా గాంధీ మే 16 న భారత దేశానికి తిరిగి వస్తారు.

అమలాపురం కాలేజి వ్యవహారాలు

పాలకవర్గం తీర్మానం

(స్వకీయ నితేఖరి)

అమలాపురం, ఏప్రిల్ 30 : ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ (5 గురు సభ్యులతో) నియమించిన సంఘంవారు కళాశాల వ్యవహారాలను విచారించి, తుది నివేదికను సమర్పించేవరకు, ఆ నివేదికను విశ్వ విద్యాలయం సిండికేట్ అమలు జరిపేవరకూ ఏలాటి సమావేశాలు జరుపరాదని స్థానిక ఎస్. కె. బి. ఆర్. కాలేజి పాలకవర్గం ఇటీవల సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించింది.

కొత్తగా ఎవ్వరినీ నియమించకుండా, అర్థికంగా ఖర్చు చేయవలసివచ్చే కొత్త పనులను వీటికి పూనుకోకుండా కళాశాల ధైనందిన పాలనను నిర్వహించేందుకు ప్రిన్సిపాల్‌కు, కళాశాల కార్యదర్శికి అధికార విస్తరణ జరిగింది.

సిండికేట్ 5 గురు సభ్యులతో నియమించిన పరిశీలక సంఘం మేనెల మొదటి వారంలో సమావేశమవుతుంది.

కాలేజి పాలక వర్గ సమావేశానికి శ్రీ ఎస్. మీనాక్షిసుందరం (విశ్వవిద్యాలయం ప్రతినిధి) అధ్యక్షత వహించారు.

కర్నూలుజిల్లాలో చక్కెర సప్లయి

జిల్లాపరిషత్తు సమావేశంలో కలక్టరు శ్రీ గురుదాస్ వివరణ

కర్నూలు, ఏప్రిల్ 29 : కర్నూలు జిల్లాకు నెలకు 270 మెట్రిక్ టన్నుల చక్కెర కోటాను ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా కలెక్టరు శ్రీ గురుదాసు నిన్నటిరోజున జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ప్రకటించారు.

జిల్లా మొత్తంమీద 126 రిటైల్ దుకాణాలు ఉన్నాయి. జిల్లా మార్కెటింగ్ సొసైటి ద్వారా పై దుకాణాలకు చక్కెర కేటాయిస్తామని కూడా కలెక్టరు తెల్పారు.

అంతట ఆదోని శాసన సభ్యుడు శ్రీ పెద్దతారాపురెడ్డి చక్కెర ధర ఆదోనిలో అధికమైనట్లు చెప్పారు. వీలైనంతవరకు జిల్లాలో చక్కెర ప్రతివారికి అందుబాటులో దొరుకునట్లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలియజేశారు.

ప్రారంభంలో కోయిలకుంట్ల పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ బుడ్డా రామకృష్ణారెడ్డి పరిషత్తు సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. దాదాపు రు. 3 లక్షలతో జిల్లాలో చాలచోట్లలో హైస్కూలు భవనాలు నిర్మిస్తున్నారు.

తర్వాత కర్నూలు జిల్లాలో మార్కాపురం, ఎమ్మిగనూరు గ్రామాలను పురపాలక సంఘాలుగా నియమించేందుకు ప్రభుత్వం జిల్లా పరిషత్తు అభిప్రాయాన్ని కోరగా, మార్కాపురం పంచాయతీ సమితి అభిప్రాయాన్ని పరీక్షించాలని తీర్మానించారు. అయితే ఎమ్మిగనూరు విషయంలో ఎమ్మిగనూరు పంచాయితీ బోర్డు పురపాలక సంఘం స్థాపనకు వ్యతిరేకంగా తీర్మానించింది. తర్వాత పంచాయితీ సమితిలో కూడా పంచాయితీ బోర్డు తీర్మానానికి అనుకూలంగా చేశారు. అయితే జిల్లా పరిషత్తులో కొందరు సభ్యులు ఎమ్మిగనూరు పంచాయితీ బోర్డు, పంచాయితీ సమితి తీర్మానానికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరగా, అందుకు అధ్యక్షులు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి వ్యతిరేకిస్తూ ఎమ్మిగనూరు పంచాయితీ బోర్డు సమితి అభిప్రాయాలను వ్యతిరేకించకుండా ప్రభుత్వానికే పంపివేయాలని కోరగా, సభ్యులు బలపరిచినారు.

తర్వాత సంజామల పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. రామరెడ్డిని జిల్లా సెలెక్టు కమిటీ సభ్యులుగా శ్రీ ఎ. వెంగళరెడ్డి ప్రతిపాదించగా, శ్రీ హనుమంతరెడ్డి బలపరిచినారు. శ్రీ రామరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధ్యక్షులు శ్రీ సుబ్బారెడ్డి ప్రకటించారు.

కర్నూలులో హంద్రీ నది గట్టులకు కాంక్రీటు

కర్నూలు, ఏప్రిల్ 29 : కర్నూలు పట్టణం బుధవారపేటలోని హరిజనుల కాలనీ దగ్గర హంద్రీనది ప్రవాహంవల్ల కలిగే నష్టాలను అరికట్టేందుకు హంద్రీనది ఒడ్డుకు రు. 71,868 వ్యయంతో చేస్తున్న కాంక్రీటు నిర్మాణానికు మంత్రి శ్రీ యం. చెన్నారెడ్డి శంకుస్థాపన చేశారు. అందులో రు. 10 వేలు స్థానిక పురపాలక సంఘం ఇచ్చింది. ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎం. హుసేనప్ప స్వాగత పత్రం సమర్పించారు. శ్రీయుతులు బి. ఎస్. రామకృష్ణారెడ్డి, కె. వెంకటసుబ్బన్న, పాలాటి రామయ్య మాట్లాడినారు. తర్వాత బుధవారపేట హరిజన యువజన కాంగ్రెసు సంఘ సభ్యులచే "గ్రామ సేవిక" నాటక ప్రదర్శనం చేశారు.

* * *

కర్నూలుజిల్లా కోడుమూరు పంచాయతీ సమితి ప్రాంతంలోని కొత్తకోట, ఎర్రదిన్నె, సుంకేసుల గ్రామాలలో జరుగుచున్న అభివృద్ధి పథకాలకు పరిశీలించిన తర్వాత ప్రపంచ ఆరోగ్యప్రచారకుడు శ్రీ జి. స్కాట్ ఆహార వ్యవసాయ ప్రచారకులు శ్రీమతి హాన్సీలీ పై గ్రామాలలో కోడి గుడ్లు, కూరగాయలను పంచిపెట్టుతూ, వీటివల్ల శరీరాన్ని శంక్తిమంతమైన పదార్థము ఏర్పడుతుందని విశదీకరించారు. వీరివెంట జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ కె. శివప్ప, సమితి అధ్యక్షులు శ్రీ కె. వేణు, గోపాలరెడ్డి, కర్నూలు బి. డి. ఒ. శ్రీ పారిపారరావు ఉన్నారు.

(స్వ. వి.)

వాడకందార్లకు సిమెంటు సరఫరా

మద్రాస్, మే 3 : సిమెంటు సరఫరా సందర్భమున లోగడ ఉత్తర్వులను మారుస్తూ, మద్రాస్ ప్రభుత్వము కొత్త ఉత్తర్వు చేసింది. దీని ననుసరించి 10 బస్తాలు అంతకు లోపు సిమెంటు కావలసినవారు అర్హతగల ఇంజనీరు, లేదా వోపరుసీరు హోదా అగ్రగల ఉద్యోగి భృవ పత్రముతో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది.

దేశోద్ధారకుడు

—స్మారకచిహ్నం సమస్య

దేశోద్ధారకుని పేర శాశ్వతముగా నొక స్మారకచిహ్నాము ఆంధ్రదేశమున స్థాపించబడాలి అనే చర్చ 1915లో ప్రారంభించబడినది. అర్ధశతాబ్దికిపైగా ఆ మహా పురుషుని దివ్యస్మృతి ఆంధ్రులయంతర్గర్భితవముగా నున్నదని విశద మగుచున్నది. ఇంత కాలముగల ఈ దివ్యస్మృతి రూపము సహింప కుండుటకు కారణము ఆలోచించాలి.

ఆంధ్ర రాజధాని నగరములో ఒక పురమందిర నిర్మాణము చేయాలని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ఈ విషయమై పూనుకుంటున్నామని చెప్పుట సంతోషకారణమని ఇది కార్యరూపము దాల్చాలని శ్రీ రామానుజస్వామి తెలుపు తున్నారు.

శ్రీ వేదాల రామానుజస్వామి తమ ప్రకటనలో ఇట్లా తెలియజేస్తున్నారు:— "రాగి నిభోగి— యోగికాని త్యాగి— మహర్షిగాని భూర్భదర్శి జాతి సర్వతోముఖాభివృద్ధికి నిరంతర ధ్యానమగ్నుడైన మహాతపస్వి— దేశోద్ధారకుడుగా, విశ్వదాతగా— సమకాలికులతో— జీవిత కాలములో— అగణ్యమైన ప్రఖ్యాతి— విశ్వవిఖ్యాతిని ఆర్జించిన శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు దివంగతులై నేటికి ఇరువదిఐదు సంవత్సరముల కాలము గడిచినది. పాటినుండి నేటివరకు ఆంధ్ర దినపత్రిక ముఖపత్రముపై ఉపిరి కాయ ప్రమాణములో గల "ఆంధ్రపత్రిక"యను తెలుగు అక్షరముల క్రింది "ఖోండురు దేశోద్ధారక నాగేశ్వరరావు"అనే ఇంగ్లీషు అక్షరాలతో గల స్మృతి చిహ్నము ఒకటి ప్రతి దినము కనబడుతుంది. ఆ ప్రాంతము

శ్రీ

వేదాల రామానుజస్వామి

లకు వెళ్లినప్పుడు శీతోష్ణ, వాత, వర్షాతపసహిష్ణుతతో వాయన విశ్రాంతిగాగల ఒక విశ్రమము ఆ మహాపురుషుని స్మారక చిహ్నముగా విజయవాడ గాంధీ నగరంలో కనబడుతుంది.

ప్రతి సంవత్సరము దేశోద్ధారకుని వర్ధంతులు జరుపుతున్నారు. ఆ నాడు అధ్యక్షులు మొదలు వక్తలు, శ్రోతలు శ్రోతృపేయముగా నేత్రానందముగా దేశోద్ధారకుని స్మృతి చిహ్నము శాశ్వత స్థాయిలో స్థాపించబడాలి; ఈ ఉపన్యాసాలు, అనగా విన్యాసాలు జరుపుతారు. అంతేగాని ఆ స్మృతి చిహ్నము ఎట్లు వుండాలి, ఎంత కాలములో ఏ ప్రదేశములో స్థాపించ బడాలి, అనునది ప్రస్తావనీయాంశముగానైనా వుండదు.

శ్రీ రామానుజ స్వామి ఇక్కడ ఇలా అన్నారు : "దేశోద్ధారకుని పేర శాశ్వతముగా నొక స్మారక చిహ్నము ఆంధ్ర దేశమునందు స్థాపించబడాలి అనేచర్చ 1915లోనే బొంబాయిలో ప్రారంభమై తుదకు నేడు బెజవాడగా వ్యవహారమునగల ఈనాటి విజయవాడయందలి ఎడ్వర్డు పురమందిరమునకు శ్రీ పంతులుగారి తైలచిత్రమును ఆవిష్కరించిన బాగుండునని నిర్ణయింప బడినదట. అయితే ఆ తీర్మానము నేడు లిఖిత రూపమునగాని, ఈ నాటి ఆవిష్కరణ రూపమునగాని దాల్చలేదుట. ఈ విషయము 1963 ఏప్రిల్ 21 ఆంధ్రపత్రిక యందుగల శ్రీ విష్ణుభొట్ల సూర్యనారాయణగారి "దివ్యస్మృతి" యను వ్యాసమువలన స్పష్టమగుచున్నది. అంటే ఈ కోరిక ఆంధ్రుల కీనాటిదే గాదనియు, అర్ధ శతాబ్దికిపైగా 'ఆ మహా పురుషుని దివ్యస్మృతి' ఆంధ్రులయందు అంతర్గర్భితముగా నున్నదనియు విశదమగుచున్నది.

ఇంత కాలముగా గల ఈ దివ్యస్మృతి రూపము వహింపకుండుటకు కారణము ఆంధ్రులయందు ఔదార్యము లేకపోవుటయా, ఐకమత్యము సన్నగిలియా ? సమర్థులగు కార్య శూరులు లేక పోవుటయా ? తమకు అన్ని విధములా మార్గదర్శి అయిన విశ్వదాతయం దభిమానము అంతరించియా ? అన్న ఇది ఏదియు కారణములు గావు. నాదేమనేయుదురో చూతమని వీరు, వీరేమి చేయుదురో చూతమని వారు ఔదాసీనత వహించుటయే. మహోన్నతవార్షికి కరిచేసిన అన్నపత్రముపలె ఒకరు సన్నద్ధులై ముందంజ వేసిన తక్కినవారు అందరు అహమహికతో కార్యభారమంతయు నిర్వహించెదరు. అట్లే ఇప్పుడునమయు మాసన్నమైనది. ఆ వ్యక్తియు సన్నద్ధమైనట్లే వున్నది.

మొన్న ఆంధ్ర రాజధానియందు జరిగిన ఇరువది అయిదవ జయంతి మహోత్సవమునందు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు అధ్యక్షత వహించి యథార్థముగా అర్ధశతాబ్దిగాగల ఆంధ్ర మహాజనుల కోరికయే వెల్లడించినట్లు అచటచట జరుగుచున్న ప్రారంభోత్సవము లలో వారు పాల్గొనినప్పుడు పదే పదే దీనిని పునశ్చరణ చేయుచున్నట్లు పత్రికలలో చూచుచున్నాము. శ్రీ బ్రహ్మయ్యగారి కృషి మూలముగా త్వరలో దేశోద్ధారకుని స్మృతి చిహ్నము రూపొందగలదని ఆశించుట కవకాశము ఏర్పడినది.

'ఇర ఈ స్మృతి చిహ్న మెట్లుండ వలయును, ఎచట ఉండవలయును అనునది ముఖ్యముగా విచారణీయాంశము. అందుకు ఇది మా సలహా. ఆంధ్రుల భాగ్యవశమున ఆంధ్ర కేసరి పట్టుదల కారణముగా భాగ్య నగరము (హైదరాబాద్) ఆంధ్ర రాజధాని అయినది. ఈ రాజధానియందు ఆంధ్రులకు సామూహిక కార్యక్రమాలు నడిపించుకొనుటకుగాని, సభలు, సమావేశాలు ఆటంకమగా జరుపుకొనుటకుగాని తగిన తావులేదు. ఇకను దేశోద్ధారకుని పేరుతో మంచి వసతులతో ఒక పురమందిరము నిర్మించిన నిత్యమై, నిరాటంకరాలవు, ఆంధ్ర మహోత్సవములు నిలయమై చిరస్థాయిగా రాణించగలదు. 'ఆంధ్ర కేసరి పేరుతో గాంధీభవన్‌లో ఒక పాలు కేటాయిస్తామన్నట్లు ఇదియు ఆలోచించబడినచో మాత్రము హర్షింపవలసిందిగా ఉండజాలదు. ఆంధ్రకేసరి అస్థి నిమజ్జనమువలె ఎట్లో అంటుబాటుకొనినట్లు ఈ స్మృతిచిహ్నము రూపొందించబడిన, అదియు అపరూపముగానే నిలవిపోగలదు.

"శ్రీ బ్రహ్మయ్యగారు కార్య దీక్షారతులు. ఆంధ్ర ప్రజానీకము ఉత్సాహభరితమైనది. ప్రభుత్వ సానుభూతి, ప్రజా సహాయము, అందదండ

పన్నుమార్పిడి పద్ధతిన రు 46 కోట్ల వ్యాపారం

లోక్‌సభలో మంత్రి మనూభాయ్‌షా ప్రకటన

న్యూఢిల్లీ, మే 3 : స్వేచ్ఛా వాణిజ్య పథకం జపాన్‌తోసహా పలుదేశాలతో పన్ను మార్పిడి ఒప్పందాలు కుదుర్చుకున్నప్పటి అంతర్జాతీయ వాణిజ్యం తీరు శ్రీ మనూభాయ్‌షా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

శ్రీ సుబోధ హన్దా అడిగిన ఒక వ్రాతపూర్వక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ ఒప్పందాలు వాలా వరకూ స్వల్పకాలికమైనవేనని - మనూభాయ్ రెండు సంవత్సరాలపాటు అమలులో ఉంటాయి- మంత్రి వివరించారు.

ఈ ఒప్పందాల క్రింద మనదేశంనుంచి ఖనిజాలు, పత్తికాయ, తదితర సరుకులు ఎగుమతి అయ్యాయి. నూనెగింజలు, యంత్రాలు, ఉక్కు, తదితర సామగ్రులు దిగుమతి అయ్యాయి.

పన్ను మార్పిడి పద్ధతిన సుమారు రు 46 కోట్ల విలువగల సరుకులు ఇచ్చి పుచ్చుకోటం జరిగినట్లు అంచనా. జపాన్‌తో ఈ విధంగా సుమారు 12-13 కోట్ల వ్యాపారం జరిగింది.

పన్ను మార్పిడికి పెట్టుకోబడిన దరఖాస్తులను పరిశీలించేటప్పుడు వాటిని ఎలా పరిష్కరించాలన్న ప్రమేయ్రాదని శ్రీ షా అన్నారు.

ఈ సందర్భంలో వాణిజ్య, పరిశ్రమలశాఖకు అవసరమైనంతగా ప్రతిపాదనలు అందాయనీ, సిరాజుద్దీన్ అండ్ కంపెనీ తరఫున మూనో ఇంతవరకూ పన్నుమార్పిడి ఒప్పందానికి చివరిమైనదన్న లాభం కలగించటం పొరపాటు. నిజానికి పన్ను మార్పిడి పద్ధతిని వాణిజ్యశాఖ సదుపయోగం వస్తువులేకుటం జరిగింది. ఆ మేరకు యిం పల్పేట్, న్యూస్ ప్రింట్, నార, యంత్రాలు, మొదలైన సరుకులు కూడా ఈపద్ధతి కిందకు వచ్చాయి" అని సంయుక్త వివరించారు.

పన్ను మార్పిడికోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించటంలో ప్రాధాన్యం సమిష్టిగా వ్యవహరించిందని శ్రీ షా చెప్పారు.

"జరిగిందేదో చట్టబద్ధంగానే జరిగిందని సభ్యులకు సంతృప్తి కలిగించాలని నా కోరిక."

పన్ను మార్పిడి దరఖాస్తులను వాణిజ్య పరిశ్రమలశాఖ మంజూరు చేస్తుందని, సిరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాలు "సందేహాస్పదంగా" ఉన్నందువల్ల ఆ కంపెనీ దరఖాస్తును తిరస్కరించటం జరిగిందనీ మంత్రి చెప్పారు.

అంతకు మునుపు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ 1962-63 లో జరిగిన 11 పన్ను మార్పిడి వ్యాపారాలలో (మొత్తం విలువ రు 17.35 కోట్లని అంచనా) గాని, 6 లింక్ వ్యాపారాలలో (మొత్తం విలువ రు 6.24 కోట్లని అంచనా) గాని సిరాజుద్దీన్ కంపెనికి సంబంధంలేదని శ్రీ షా చెప్పారు.

కంట్రాకు కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్

రాజ్యసభలో బిల్లు

న్యూఢిల్లీ, మే 4 : కంట్రాక్ట్ ద్వారా నియమింపబడిన లేదా కంట్రాక్టర్ క్రింద పని చేస్తున్న కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కలిగించే నిమిత్తం: (ఆర్. కె. మాలవియా నేడు రాజ్యసభలో ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని సవరించే బిల్లును ప్రతిపాదించారు.

కంట్రాక్టర్ ద్వారా నియమింపబడిన లేదా కంట్రాక్టర్ క్రింద పని చేసే కార్మికులు మండి ప్రావిడెంట్ ఫండ్ నిధులకు యజమాని వసూలు చేయడానికి ఖచ్చితమైన నిబంధన ఏదీ లేదు గనుక, ప్రస్తుత చట్టంలో కొన్ని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని విరుదు సుప్రీం కోర్టు తీర్పు యిచ్చింది. ఈ తీర్పాన్ని సవరించి, కంట్రాక్టరుమండి యజమాని నిధులకు సమూలు చేయుగలిగేందుకు బిల్లుగా ఈ సవరణ బిల్లు తెచ్చారు.

ప్రస్తుతం ప్రావిడెంట్ ఫండ్ చట్టం 76 పరిశ్రమలకు వర్తిస్తుంది.

ఉస్మానియా బి. డి. ఎస్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 3 : ఉస్మానియా విశ్వవిద్యాలయంవారి బి. డి. ఎస్. 1, 2 3 తుది పరీక్షలలో ఈ క్రిందివారు ప్యాసయినారు:

బి. డి. ఎస్-1

ప్యాసయినవారు:—
1 3 8 10 12 13 15 18 నుంచి 20 22 నుంచి 24. 26 31.

అనాటమీలో మాత్రం ప్యాసయినవారు: 1 25 32 33.

పిజియాలజీలో మాత్రం ప్యాసయినవారు 4 27 29.

బి. డి. ఎస్-2

ప్యాసయినవారు:—35 36 38 45 47 52. నుంచి 54 56 57 66 67.

పరీక్ష పూర్తి చేసినవారు:—59 నుంచి 61 63 నుంచి 65.

ఈ క్రిందివారు వారి పరిబర్లకు ఎదురుగా ఇచ్చిన సబ్జక్టులలో ప్యాసయినారు.

34.....1 3 4 5.
37.....1 4 5.
39.....1 2 5.
40.....2 3 4 5.
50.....3 5.
55.....1 2 3 4.
58.....1 4 5.
62.....4.

(గ్రూపు 1 — జనరల్ అండ్ డెంటల్ పాథాలజీ.
గ్రూపు 2 జనరల్ పాథాలజీ.
గ్రూపు 3 ఓరల్ అనాటమీ,ఫిజియాలజీ.
గ్రూపు 4 క్లినికల్ డెంటల్ సర్జరీ.
గ్రూపు 5 ప్రొస్థెటిక్ డెంటిస్ట్రీ.

బి. డి. ఎస్-3

ప్యాసయినవారు:—68 నుంచి 71 74. 76 నంబరు పరీక్ష పూర్తి చేశారు. 72—1 2 4, 73—2 4, 75—2 3 4 సబ్జక్టులలో ప్యాసయినారు.

బి. డి. ఎస్ (ఫైనల్)

ప్యాసయినవారు 77 నుంచి 79. 80 నంబరు అభ్యర్థి అవసేటివు డెంటిస్ట్రీ సర్జరీ, మోరల్ హైజీనిలలో ప్యాసయినారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పిహెచ్. డి. (వ్రాత) ఫలితాలు

తిరుపతి, మే 3 :

1963 జనవరిలో జరిగిన పిహెచ్./డి. (వ్రాత) పరీక్షలలో క్రింది నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

ఇంగ్లీషు : 1 మరియు 2.
సంస్కృతము: 3 మరియు 4.
తెలుగు :— 5 మరియు 6.
హిందీ:— 7 మరియు 8.
ఫిలాసఫీ:— లేరు.
చరిత్ర:— 10 మాత్రము.
ఎకనమిక్స్:— 12 13 మరియు 14.
జువాలజీ:— 15 మాత్రం.
జియాలజీ:—లేరు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం డిప్లొమా పరీక్షల ఫలితాలు

వాల్తేరు మే 3:

1963 ఏప్రిల్‌లో జరిగిన క్రింది పరీక్షలలో క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

ఆప్తమాలజీలో డిప్లొమా:—2141 79 81 82 84 85 మరియు 2186.

లారింగాలజీ, ఓటాలజీలలో డిప్లొమా

పార్టు 1:—2136 69 మరియు 2170.

పార్టు 2:—2137 39 68 72 73 74 75 76 మరియు 77.

హైదరాబాదులో ఈమధ్య జరిగిన కవిసమ్మేళనంలో కేంద్రసమాచారమంత్రి శ్రీ గోపాలరెడ్డి ఉపన్యసించారు.

కొలంబో ప్రతిపాదనల ఆమోదంవల్ల ప్రజల ఉత్సాహం నశించింది

దేశద్రోహుల చర్యలు కనిపెట్టివుండాలని రాష్ట్రజనసంఘం హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

మచిలీపట్నం, మే 4 : చైనా, పాకిస్తాన్ దేశాలు ఉమ్మడిగా మన దేశముపై దాడికి తయారు అవుతున్నారన్న విషయం ఖరారయినదాని, సందర్భానుగుణాల చర్యలను కనిపెట్టి వుండాలని, కొత్త సమస్యలను సృష్టించి రక్షణ ప్రయత్నమును వమ్ముచేసే దేశద్రోహుల చర్యలను కడు జాగ్రత్తతో కనిపెట్టాలని ఆంధ్రప్రదేశ్ జనసంఘం అర్థశాస్త్రిక సర్వసభ్య సమావేశము ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ రాజకీయ తీర్మానము చేసింది.

స్వల్ప విభేదాలను విస్మరించి దేశ రక్షణకు ఏకమత్యమునకు నిలవాలని జాతీయవాదులకు జ్ఞప్తి చేసింది.

ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ జనసంఘం అధ్యక్షుడు (జాపూడి యజ్ఞనారాయణ అధ్యక్షత వహించారు. సుమారు 360 మంది ప్రతినిధులు వచ్చారు.

అత్యవసర పరిస్థితిలో తీసుకొనవలసిన చర్యలను తీసుకోకుండా ఈ పరిస్థితిని అధికార పక్షము స్వార్థానికి వినియోగించుకుంటోందని ప్రధానమంత్రి కల్పించిన అవకాశాలు ఎల్లకాలమూ నిమ్ముల దేశభక్తులను, మిత్రదేశాలను దుయ్యబట్టుతున్నారని, ఇందువలన అత్యవసర ఎకటన అర రహితమై తమాషాగా తయారు అయిందని ఈ తీర్మానములో పేర్కొన్నారు.

జాతి అంతా ఏకతాటిపై నిలబడి దురాక్రమణధారుని గెంటివేయటానికి సిద్ధంగా వుండగా ప్రభుత్వము కొందరి ప్రతిపాదనలను అంగీకరించి ప్రజలలో ఉత్తేజమును నింపేందని కూడా పేర్కొన్నారు.

అధిక పన్నుల భారముతో క్రుంగిపోతున్న ఈ తరుణములో, ఇతర సమస్యలను సమీకరించకుండా ప్రజలపై అదనపు పన్ను భారాన్ని మోపడానికి ప్రభుత్వానికి అర్హత లేదని మరొక తీర్మానములో పేర్కొన్నారు.

పన్ను బకాయిలు వసూలు చేయడము, పన్నుల యెగవేతను అరికట్టడము, విలాస భద్రులను, దుబారాను తగ్గించడ , మద్యపాన నిషేధ చట్టమును రద్దు చేయడము వంటి చర్యలను తీసుకోవలెనని పేర్కొనింది.

గత ఎన్నికలు పంచవర్షాలలోను జాతీయ భాషను పెంపొందించుటలో కేంద్ర విధానము విఫలమైనదని పేర్కొన్నారు. ఇంగ్లీషు భాష్యము పోవాలని అధికార భాషా తీర్మానములో పేర్కొన్నారు.

రెండవ భాషా సంప్రదాయ చేయకుండ రాజ్యాంగాన్ని సవరణ చేసి, తమిళ పత్రికలు విధానము వెలువడుటకుండా పన్నుతి భాషా బిల్లు ద్వారా భాషా దాస్యమును కొనసాగించాలని ప్రభుత్వం నిశ్చయించిందని బిల్లు కు తమ వ్యతిరేకతను ప్రకటించారు.

అయితే ఈ బిల్లును అమలుపరిచే సమయములో, దానిలోని అంశాలను అమలు జరపడంలో అవకతవకలు జరగకుండా కేంద్రములో హిందీకి, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుకు ప్రాధాన్యము ఇవ్వాలని కోరారు.

భూమిశిస్తు పెంచి రైతాంగముపై భారాన్ని రాష్ట్ర ప్రభుత్వము హెచ్చించుచున్నదని 1951-52 లో రు 41 కోట్లనుంచి 61-62 కు భూమిశిస్తు రు 103 కోట్లు అయిందని ఇందువలన అదనపు శిస్తు వసూళ్లను వాయిదా వేయాలని కోరారు.

నిర్బంధ పొదుపు బిల్లును ఉపసంహరించుకోవాలని మరొక తీర్మానము చేశారు.

అమ్మకము పన్ను చట్టమునకు రాష్ట్ర ప్రభుత్వము తలపెట్టిన సవరణలను వ్యతిరేకిస్తూ వివిధవ్యాపారసంస్థలు సూచించినట్లు వ్యాపారులకు, ప్రజలకు సౌకర్యముగావుండుటకోసం ప్రభుత్వానికి అదనపు ఆదాయము సమకూర్చుట 'ఒకదాపా అమ్మకము పన్ను' విధించాలని కోరారు.

స్వర్ణ నియంత్రణ నిబంధనలవలన జీవనభృతి కోల్పోయిన 50 లక్షలమంది స్వర్ణకారులకు బంజరుభూములు కేటాయించి, 14 కారెట్ నగల తయారీకి ఉచితశిక్షణ సౌకర్యాలు కలుగజేయాలని కోరారు.

హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీవిరమణకు సంబంధించిన రాజ్యాంగసవరణను వ్యతిరేకించారు.

గోదావరిపై రామపాదసాగర్ వద్ద రైలు, రోడ్డుకు ఒకేవంతెన నిర్మించాలని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకమండలము ఏర్పాటుచేయాలని, నెల్లూరునుంచి నాగార్జునసాగర్‌మీదుగా హైదరాబాద్‌కు కొత్త రైలుమార్గము వేయాలని కూడా తీర్మానించారు.

జాతీయసమైక్యతపై సర్దుబాటు జాతీయము 311 మూ తము సవరణను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని అభ్యర్థించారు.

దేశరక్షణలో అసువులు బాసిన జవానులు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, కాటూరి వెంకటేశ్వరరావు, రాహుల్ సాంకృత్యాయన్ మరణమునకు సానుభూతి తెలిపారు.

మరణాల్లో దిగుమతిని వ్యతిరేకించి, చేనేతకు పిలుపు ధోవతుల నేను కొనుగోలుచేయాలని స్వామి వివేకానంద కాస్యని గమనించి కన్యకుమారిలోని శ్రీపాదంమీద ప్రతిష్ఠచుటకుగాను మతి ఇవ్వాలని మద్రాస్ ప్రభుత్వాన్ని కోరారు.

త్రుటియు ప్రణాళిక క్రింద సాధించిన అభివృద్ధిసమీక్ష

వ్యవసాయంలో చెప్పుకోతగినంత లేదు

న్యూఢిల్లీ, మే 4

తృతీయ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలోను వ్యవసాయరంగంలో ఉత్పత్తి చెప్పుకోతగినంతగా పెరిగి లేదు. పారిశ్రామికరంగంలో ఉత్పత్తి పాలుకు 8 శాతం చొప్పున అభివృద్ధి చెందింది.

వేరు ఈ ప్రణాళిక తాలూకు అభివృద్ధి వివేదికను లోక్‌సభముందు వుంచారు. ముఖ్యముగా పెట్టుబడిసరుకుల ఉత్పత్తి ప్రోత్సాహకరంగా కొనసాగుతున్నట్లు ఇందులో పేర్కొనబడింది.

ఇప్పుడు పరిశీలింపబడిన రెండు సంవత్సరాలలోను వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంవుంది. అంతేగాక, అత్యవసరపరిస్థితి గూడా దేశంలో ప్రకటింపబడింది. ఈ ప్రకటనవల్ల ఆర్థికపరిస్థితిలో నెలకొన్న మార్పు ఏమీ ఇంకా స్పష్టంగా కన్పించడంలేదు. ఆర్థిక వ్యవహారాలు ఎటువంటి ఒడుదుడుకులు లేకుండా కొనసాగుతున్నాయి.

1961-62 లో జాతీయ ఆదాయం 2.1 శాతం మాత్రం పెరిగింది. ఇది రెండో ప్రణాళికలో సాధింపబడిన సగటు రేటుకన్నా, 1960-61 లో సాధింపబడిన రేటుకన్నా గూడా చాలా తక్కువ. రెండో ప్రణాళిక సగటు రేటు 4% 1960 - 61 లో జాతీయ ఆదాయం 7 శాతం పెరిగింది.

ఇప్పుడు గూడవ ప్రణాళిక మొదటి సంవత్సరాలలో వ్యవసాయరంగంలో ఉత్పత్తి తగ్గినందువల్లనే జాతీయ ఆదాయం పెరుగుదల గూడా తగ్గింది.

పారిశ్రామిక రంగంలో గూడా 1961-62 లో అభివృద్ధి కొంచెం మందంగానేవుంది. ముడి పదార్థాలు సరిగ్గా లభ్యం కాకపోవడం, విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడటం మొదలైనవి ఇందుకు కారణాలు.

తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరంలో జాతీయంగా సమోత్పత్తి అంతగా పెరక్కపోయినా, ధరలుమాత్రం పెరగలేదు. 1960 61 లోని భాగా ఫంటలు వండటం, అవి నిల్వఉండటం ఇందుకు కారణం.

1962 63 లో ధరల పరిస్థితిలో కొంతమార్పు వచ్చింది. ఆహార పదార్థాలకు సంబంధించినంత రకు ధరలు పెరిగాయి. ఈ పెరుగుదలతో కొంత తరుణ వ్యాపారులు లక్షణాలకు సంబంధించింది. అయితేనే ఆ తర్వాత ధరలు మళ్ళీ కుదుటపడ్డాయి. 1962 దాకా హెచ్చుతూ వచ్చిన ధరలు ఆ తర్వాత తగ్గడం మొదలుపెట్టాయి. ఇప్పుడు కొంత వరకు కుదుటపడ్డాయి. విమైనా 1962 మార్చి నాటికన్నా ఈ ధరలు 3 1 శాతం అధికంగా వున్నాయి.

తరిమి ఆర్థిక వనరుల పెంపుదల పరిస్థితి ప్రభావాన్ని ప్రస్తావించి, ఎలా కొన్ని సందర్భాలలోతప్ప, రుణాలవసరాలు పెరిగినందువల్ల, పౌరుల వినియోగానికి కావలసిన సరకులు ఇబ్బంది కలిగించేంతగా తగ్గలేదని వివేదిక పేర్కొన్నది. కాగా పౌరుల అవసరాలు అధ్యమైన సరకులకు అనుగుణంగా ఉండటానికి నిలువరాల కారణాలు ఉపకరించాయి.

ఈ కారణాలు ప్రజల అవసరాలు అంతగా పెరిగిపోకుండా చేశాయి. దీనికితోడు ఉత్పత్తి లో కొంతమేర గుదల కనిపించింది. ఆయా వస్తువుల ఉత్పత్తి నిరిగిన పెట్టుగకపోయి నట్లయితే ఆర్థిక వనరు లే కలిగే పరిస్థితి ఎలా కన్పించనా చేయటం ప్రమాదకరమని వివేదిక పేర్కొన్నది.

"రక్షణ అభివృద్ధి కార్యక్రమాల అవసరాలు వచ్చేసరికి ఎక్కువ అవుతాయి దిగుమతులు ఎక్కువ చేసుకోవటంద్వారా ఈ అవసరాలు తీరుకునే వీలులేదు. అంతేకాక, పరిస్థితి మారింగ, కొన్నిముఖ్యమైన పరంగాలలో ప్రణాళికను త్వరితగతిని అమలు చేయవలసి ఉంటుంది. ఈ కారణంగా సాధన సంపత్తిని సమీకరించుకునే యత్నం ఇంకా ఎక్కువగా చేయవలసి వుంటుందని సూచితం అవుతుంది."

తూర్పుపాక్ నుంచి భారతీయులవలస

లోక్‌సభలో ఉపవిదేశాంగమంత్రి ప్రకటన: త్రిపురాలో పునరావాసం

న్యూఢిల్లీ, మే 4: తూర్పు పాకిస్తాన్ నౌకాశ్రయపట్టణమైన చిట్టగాంగ్ నుంచి 33 హిందూ కుటుంబాలు ఏప్రిల్ 1 న కొండి కుటుంబాలు త్రిపురలో ప్రవేశించినట్లు విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ నేడు లోక్‌సభలో వెల్లడి చేశారు.

ఆ జిల్లా లోని అధిక సంఖ్యాక పన్నుమ్మలు తమ ఇండ్ల లో లూటీచేసినందున తాము అక్కడ నుంచి రక్షణ లేక తప్పలేదని ఆ కుటుంబాలవారు తెలిపినట్లు కూడా శ్రీ సింగ్ పేర్కొన్నారు.

ప్రస్తుతం ఈ కొండికీక కుటుంబాలకు సిద్ధి నగర ప్రాంతంలో పునరావాసము ఏర్పాట్లు జరిగాయి. త్రిపురా ప్రభుత్వం ఈవిషయాన్ని తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం దృష్టికి తెచ్చింది. ఆధికారులు గూడా అందజేసింది. ఈ ఆవంశులకు కారకులను శిక్షించవలసిందిగా కోరింది.

ఏప్రిల్ 3 వదారితప్పి తూర్పు పాకిస్తాన్‌లో ప్రవేశించిన 21 మంది వంతకాలను తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం విడుదలలో పెట్టింది. వారు ఆ పాకిస్తాన్‌లోని రాజ్‌షాహి జిల్లాలో ప్రవేశించారు: వీరిను బెంగాల్‌లోని దుంకా గ్రామానికి చెందిన వీరిని పిలిపి పెట్టవలసిందిగా ఆ జిల్లా మేజిస్ట్రేటును రాజ్‌షాహి జిల్లా మేజిస్ట్రేటును అభ్యర్థించినట్లు గూడా దినేశ్‌సింగ్ లోక్‌సభలో తెలియజేశారు.

కర్నూలు మున్సిపల్ ఛేర్మన్

శ్రీ పాలాదిరామయ్య ఎన్నిక: ముగ్గురు సభ్యుల వాకౌట్

కర్నూలు మే 5 కర్నూలు పురపాలక సంఘ సభ్యులు ఎప్రిల్ 29 న జరిగిన సమావేశంలో, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్యను పురపాలక సంఘాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

1962 అక్టోబర్ 24 న పురపాలక సంఘాధ్యక్షులుగా నుండి మహబూబ్ అలీ ఖాన్‌ను ప్రభుత్వం తొలగించినందున ఈ ఎన్నిక జరుపడమైనది. నది 32 మంది సభ్యులుకాగాను, సమావేశానికి 21 మంది హాజరయినారు. శ్రీ పాలాది రామయ్య పేరును శ్రీ జె. లక్ష్మణ్ సింగ్ కాకూర్ ప్రతిపాదించగా శ్రీ అబ్దుల్ గఫార్ బలపరచారు. ఎదురు పోటీలేదు. శ్రీ పాలాదిరామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు శ్రీ మహాదేవరావు ప్రకటించారు.

శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన ఉదయం నెల 3 వ తేదీన పురపాలక సంఘం సాధారణ సమావేశం జరిగింది. అయితే సమావేశ ప్రారంభంలో శ్రీ కె. విఠల్‌రావు లేదా సమావేశము జరగడానికి వీలుకాదని అధ్యక్షుని ఎన్నిక చెల్లదనే అభ్యంతరం తెల్పగా, మున్సిపల్ చట్టంలోని 13 (11) సబ్‌సెక్షన్ ప్రకారం అధ్యక్షుని ఎన్నికలు నిర్వహించబడినవిధంగా పేర్కొన్న శ్రీ పాలాది రామయ్య శ్రీ విఠల్‌రావు అభ్యంతరాన్ని త్రోసిపుచ్చారు. అందుపై శ్రీయుతులు కె. విఠల్‌రావు, ఆర్. ఎల్. నాయక్, నజీర్ అహమ్మద్ సమావేశంనుండి నిష్క్రమించారు.

వచ్చేసారిలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ముఖ్యులు పరిపాలనశాఖామంత్రి శ్రీ ఆరోపాటి వెంకటరామయ్యగార్లకు పాలనాధ్యక్షులు కర్నూలు పట్టణ ప్రజలకు త్వరలో మంచినీటి సరఫరా కల్పించుటకు తీవ్రప్రయత్నాలు చేస్తున్నట్లు శ్రీ పాలాది రామయ్య ప్రకటించారు.

కంటోన్‌మెంటులో ఇళ్లపన్ను హెచ్చింపు

ఆర్థికసంఘం సిఫార్సుకు వ్యతిరేకత

హైదరాబాద్, మే 3 : కంటోన్‌మెంటు ప్రాంతములో ఇళ్ల పన్నును హెచ్చించాలని బోర్డు ప్రత్యేక ఆర్థిక సంఘం చేసిన సిఫార్సును ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. రామచందర్, బి. అంజయ్య తీవ్రముగా ప్రతిఘటించారు. గత సోమవారము జరిగిన వెలసరి సమావేశానికి కర్నూలు యం. కె. యూంటియా, అధ్యక్షత వహించారు.

కార్పరేషన్ పన్నుతో సమానముగా కంటోన్‌మెంటు ప్రాంతములో గూడా ఇళ్ల పన్నును హెచ్చించాలని ప్రత్యేక ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. కార్పరేషన్ కల్పించిన పౌర సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వవలసిందిగా సభ్యులు కోరారు.

ఇంటిపన్ను హెచ్చించుటకు వ్యతిరేకముగా వచ్చిన తీర్మానమును వోటుకు పెట్టగా 7 వోట్లు వ్యతిరేకముగా 4 వోట్లు అనుకూలముగా వచ్చి వీగిపోయింది.

ఆర్థిక సంఘం, పబ్లిక్ వర్క్స్ సంఘ ఎన్నికలు జరిగి 7 గురికి బదులు 6 గురు సభ్యులతో సంపూర్ణమైనట్లయింది. శ్రీయుతులు రామచందర్, హిరాలాల్, అంజయ్య, రాజలింగం ఎన్నిక విధానమునకు అసమ్మతి తెలిపి తాము ఎన్నికలో పాల్గొనజాలమని అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షునికి స్వాగతసన్నాహాలు

హైదరాబాద్, మే 4, కాంగ్రెసు అధ్యక్షుడు (దామోదరం సంజీవయ్య మే 10 న ఖమ్మానికి గమనమునకు సందర్భమున ఏర్పడిన ఆహ్వాన సంఘం తాలూకు ఆర్థిక ఉపసంఘమునకు అధ్యక్షులుగా వుండుటకు (కాలవ నూకయ్య నారాయణ, అంగీకరించారు. ఆహ్వానసంఘమునకు నిధులు ఉదారముగా ఇవ్వవలసిందిగా దినాలయన విజ్ఞప్తిచేస్తున్నారు.

నగర కాంగ్రెసు అధ్యక్షుడు (బి. రాంశేషు అహ్వానసంఘం ఉపాధ్యక్షుడుగా వుండదానికి వప్పుకున్నారు.

మే 10 వ తేదీ సా. 7 గంటలకు జరిగే బహిరంగసభకు అధ్యక్షత వహించనున్న సీడిగా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు (శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య కోరారని నిర్ణయించారు. ఆ సమావేశములో కాంగ్రెసు అధ్యక్షులు ఉపన్యసిస్తారు.

మంత్రుల పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, మే 3: ఎర్రకుంట జిల్లా, మధ్యనిషేధశాఖామంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు మే 11న తాండూరు వెడతారు. అక్కడ నుండి బంజాపల్లి కాలనీ (పారిశ్రామికవాడకి బషీరాబాద్ వెళ్లి, ఆ రోజున పాయంత్రానికి తిరిగి వస్తారు.

తీవ్రన్యూమంత్రి (శ్రీ మూకల రామచంద్రారెడ్డి మే రెండవ వారం సిటిమీదుగా గూడూరు వెడతారు. బస్సులు ఢీ వెళ్లి నుర్రుడు మధ్యాహ్నము తిరిగివస్తారు. మే 11వ తేదీన గుడవెళ్లి, గుడివాడ, సింగరాయకొండ, కారెడు, సుబాబూబాబాద్ జమళ్ళపల్లి వెళ్లి 19న తిరిగి వస్తారు.

ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఎన్. ఆర్. పై, శివరామ ప్రసాద్ మే 7వ తేదీ నుండి లో ముదాస్‌వెళ్ల 8వ తేదీన తిరిగివస్తారు.

దఫరీ, విశ్వనాథశాస్త్రి నివేదిక మొదటిభాగం

అనధికారికంగా వెల్లడి: రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, మే 4: ఢిల్లీ మూడ్ కాంగ్రెస్‌లో కొట్టివేసినగూర్చి బోస్ విచారణ సంఘం కనుగొన్న విషయాలన్నీ తమ అభిప్రాయాలను తెల్పుతూ అంగీకార్థి జనరల్ (శ్రీ దఫరీ మరియు సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీ విశ్వనాథశాస్త్రి అందజేసిన నివేదిక మొదటి భాగాన్ని సభ గురువారం ఉదయం వేడు రాజ్యసభలో వెల్లడించారు (ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు

ఈ న్యాయశాస్త్రవేత్తలు సమర్పించిన నివేదిక రెండవ భాగాన్ని ప్రభుత్వం ఈ వారమే ప్రకటించింది. బోస్‌సంఘం కనుగొన్న విషయాలధృవీకరణ పేరిట చట్టంలో చేయదగు మార్పులను వీరు ఈ భాగంలో సూచించారు.

కమ్యూనిస్టు పార్టీ వారుకుడు (శ్రీ భూపేష్ గుప్త నివేదిక "మొదటి భాగం" (ప్రతిని ఒక దానిని చూపుతూ, మరికొంతమంది పార్లమెంటు సభ్యులతోపాటు తమకుకూడా ఈ నివేదిక "అనధికారికంగా" అందిందని తెలిపారు. బోస్ సంఘం నివేదికపై వచ్చే వారంలో జరుగనున్న చర్చలో ప్రభుత్వం ఈ పరుగులను ఎంతమేరకు అంగీకరించాలో ఆలోచించాలని ప్రతిపాదించారు.

శ్రీ ఎ. బి. వాజ్‌పేయీ (జనసంఘం) మాట్లాడుతూ, నివేదిక మొదటిభాగాన్ని "క్షుణ్ణంగా పరిశీలించడానికి" ప్రభుత్వం సభ్యులకు కాపీలు పంపిణీ చేయవలసిందిగా కోరారు.

నివేదిక మొదటి భాగం సమర్పించిన తేదీ ఎప్పుడు తరిగిందని శ్రీయుతులు ఎ. డి. మణి (ఇండిపెండెంట్), ఎం. ఎస్. గురుపాదస్వామి (పి. ఎస్. పి.) ప్రశ్నించారు.

దినపత్రికలలో తెల్పిన ఒక ఇంటర్వ్యూ మీద కొంతసేపు చర్చ జరిగిన తరువాత, ఆ నివేదిక ప్రతి అసలు దొరికి సకలు అవునోకాదో సరిచూచే దుకు దానిని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి అందజేయవలసిందిగా శ్రీ గుప్తను సభాపతి ఆదేశించారు.

శ్రీ గుప్త ఆ ప్రతిని సభవారిముందు ఉంచడానికి సిద్ధమైన తెల్పగా, దానిని మంత్రికి పంపమని సభాపతి [illegible]

సభ్యుల దృష్టికి [illegible] అభ్యంతరం లేదా? అని [illegible] సభ్యులు అభ్యంతరం లేదని సమాధానమిచ్చారు. నివేదిక మొదటి భాగం [illegible] తమకు సభాపతి అన్నారు.

రాజధాని వార్తలు

కాలిబాటలమీది ధునాణాల నిర్మూలన

జోక్యం కల్పించుకొన కమిషనర్ నిరాకరణ

హైదరాబాద్, మే 4 : కాలిబాటలమీది ధునాణాల నిర్మూలన పుద్యమంలో కల్పించుకొనుటకు మునిసిపల్ కమిషనర్ శ్రీ లోకనాథము నిరాకరించినట్లు తెలిసింది.

ఫుటపాతకసంఘం ఉద్యోగులు పోలీసుబసోయంతో అక్రమంగావున్న బంకులు (దబ్బాలు) ను తీసివేయడము ప్రారంభించారు.

కొంతమంది కార్మికవాయకులు శ్రీ యం. యం. హుసేం నాయకత్వమున కమిషనర్‌ను కలుసుకొని నిర్మూలన కార్యక్రమమును నిలిపివేయవలసిందిగా కోరారు. స్థానికపాలన కార్యదర్శికి కూడా ఇల్లాంటి విన్నపమేచేశారు.

నిన్న మధ్యాహ్నం అబిడ్ చౌకీగా అక్రమంగా నిర్మించిన 9 బంకులను నిర్మూలించారు. వీనిలో నగన్‌లాల్, ఆహమ్మదలకు చెందిన బంకులలో సహా వార్తాపత్రికలు, బీరులు, పాడరసులు అమ్మే డబ్బాలువున్నాయి. ఎల్లాంటి దుర్ఘటన జరుగకుండా పురపాలకసంఘం ఉద్యోగులకు సాయుధపోలీసులు మద్దతుగావున్నారు.

ఈ నిర్మూలనా కార్యక్రమమును గూడ బాధితులు జనము చేశారు. ఈ హడావిడిలో ఒకడు జనములో ఒకరికిబ్బు కొట్టి వేయడానికి యత్నించగా పట్టుకొని పోలీసులకు వప్పగించారు.

కార్పరేషన్ రెవెన్యు ఆఫీసరు శ్రీ ఎ. సుబ్బరాజు మునిసిపలు జవానులు కామాటీల సహకారముతో రెండుగంటలో బంకులన్నింటిని తీసివేయించారు.

ఈ ఉద్యమం కొన్నాళ్లు సాగుతుందని దాదాపు 300 బంకులను తీసివేస్తారని శ్రీ సుబ్బరాజు చెప్పారు.

జిల్లాజడ్జీల బదిలీలు

హైదరాబాద్, మే 2 : శ్రీ సి. జగన్నాథాచార్యులను శలవునుంచి రాగానే మరల కరీంనగర్ జిల్లా సెషన్సు జడ్జిగా శ్రీ కె. వెంకట రంగయ్యస్థానే నియమించారు.

సబ్ జడ్జిగా మారుతున్న శ్రీ యం. బి. ఎ. మూర్తిస్థానే శ్రీ కె. వెంకటరంగయ్య చిత్తూరులో అదనపు జిల్లా జడ్జిగా పని చేస్తారు.

శ్రీ నందగిరి వెంకటరావును పశ్చిమ గోదావరి, శ

హిందీ భాషేతరుల సమ్మతిపైనే అధికారభాషావిధానంలో మార్పు

రాజ్యసభలో నెహ్రూ పునరుద్ఘాటన: అయితే ఈ హామీని చట్టంలో చేర్చవీలుకాదని ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 4: అధికార భాషావిధానానికి సంబంధించి ఎటువంటి మార్పు జరిగినా హిందీయేతరప్రాంతాలవారినమ్మతి హిందగలమని భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు తిరిగి హామీ ఇచ్చారు.

ఇందుకు శాసనరీత్యా చర్యతీసుకొన్నట్లయితే ఆసాధారణపరిస్థితి ఏర్పడుతుందని, అది దుస్సంప్రదాయానికి దారితీస్తుందని ప్రధాని విశదపరిచారు.

రాజ్యసభలో అధికారిభాషాబిల్లుపై చర్చలో ప్రధాని జోక్యంకలుగజేసుకొంటూ వీసామార్పు కేంద్రప్రభుత్వోద్యోగులకు హామీకరంకాకుండ, కొత్తగా ఉద్యోగంలో ప్రవేశించేవారికి బాధాకరంకాకుండా జాగ్రత్త వహించగలమని చెప్పారు.

1965 తర్వాత ఆంగ్లం వినియోగానికి రాజ్యాంగరీత్యా గల అవరోధం తొలగించడమే బిల్లుఉద్దేశ్యమన్నారు.

"విదేశాలతో రాగల అవసరాలదృష్ట్యానే గాక భారతీయభాషలమధ్య సంధానభాషగా ఆంగ్లం చాలకాలం వినియోగంలో ఉండగలదని నా స్వాభిప్రాయం" అని ప్రధాని వెల్లడించారు.

బిల్లుపై నేడు, రెండవరోజు చర్చజరిగినప్పుడు జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ మాట్లాడుతూ; ఆంగ్లం స్థానే హిందీని అధికారభాషగా చేసేందుకు రాజ్యాంగంలో చెయ్యబడిన నిర్ణయమును అమలు జరిపి తీసుకొనిరానందుకు ప్రభుత్వాన్ని విమర్శించారు.

హిందీవ్యవహారాల మంత్రి

హిందీకి మారడానికి ఒక గడువంటూ పెట్టాలన్నారు. హిందీభాష వ్యవహారాల నిమిత్తం కేంద్రంలో ఒకశాఖ ఏర్పాటుచెయ్యదగునన్నారు.

ఆచార్య ఎమ్. రత్నస్వామి (స్వతంత్ర) బిల్లును వ్యతిరేకిస్తూ, రాజ్యాంగాన్ని సవరించడంద్వారా యథాస్థితిని కాపాడాలని కోరారు.

ఇంగ్లీషు సహాధికారభాషగా కొనసాగడం హిందీకి మేలు అనేఅభిప్రాయాన్ని శ్రీ కే. సంతానం ప్రకటించారు. హిందీప్రాంత ప్రజలు తమ భాషలో, తమశక్తిసామర్థ్యాలలో నమ్మకం, విశ్వాసం పొందివుంటే దక్షిణాదివారిని చూచి కించపడ నవసరంలేదన్నారు.

హిందీయేతర ప్రాంత ప్రజలకు నెహ్రూ ఇచ్చిన హామీ ఏదో ఒకరూపంలో బిల్లులో చేర్చబడునని శ్రీ బి. ఎస్. నపూ కోరారు.

బిల్లువల్ల ఉత్తర, దక్షిణభారత ప్రజల సంబంధాలు ఎలాపరిణమిల్లగలవనే తాను కలత చెందుతున్నానన్నారు.

చర్చకు దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సోమవారంనాడు సమాధానమిస్తారు.

హిందీతోపాటు అధికారభాషగా ఇంగ్లీషు ఇంతకాలం కొనసాగవచ్చునంటూ బిల్లులో ఎలాంటి గడువు పెట్టలేదని, 10 ఏళ్ళ తరువాత, హిందీ ఎంతవరకు అభివృద్ధి పొందీ మాత్రమే సమీక్ష జరుగుతుందని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అధికార భాషాబిల్లును సమర్థిస్తూ చెప్పారు.

1965 తరువాత ఇంగ్లీషును అధికారభాషగా కొనసాగించడానికి రాజ్యాంగంలో వీలు లేకపోవడంతో ఆ ఆటంకాన్ని తొలగించడానికి ఈబిల్లు ఉద్దేశించబడింది అని ఈ బిల్లులో ప్రధానమంత్రి ఇచ్చిన వాగ్దానాలను చేర్చలేదనే విమర్శలు తనకర్థం కావడంలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

"1965 తరువాత కేంద్రప్రభుత్వ అధికారభాషగా ఇంగ్లీషు వాడకం దాదాపు అంతమైపోవాలని రాజ్యాంగంలో నిబంధన ఏర్పాటైఉంది. అధికారభాషగా ఇంగ్లీషును కొనసాగించడానికి ఈ అడ్డంకిని తొలగించే నిమిత్తం ఈ బిల్లు అవసరమైంది. ఇప్పటికి ఇంగ్లీషు అదనపుభాషగా లేదా సహ అధికారభాషగా ఇప్పటిలాగానే అమలులో వుంటుంది" అన్నారు.

అన్నాదురై ధోరణి: నెహ్రూ ప్రస్తావన

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో ఇంకా క్రింది విధంగా పేర్కొన్నారు:

"శ్రీ అన్నాదురై చెప్పినట్లు భారత్ బహుభాషా దేశమే. వేరువేరు లెగలకు సంబంధించినవారు కూడా మనదేశంలో వున్నారు. బహుభాషా ప్రాంతమైన భారత్‌వంటి దేశంలో రెండు భాషాపద్ధతులున్నవి.

ఉత్తర భారత భాషలకు సంస్కృతం మాతృస్థానం. దక్షిణభారత ప్రాచీన భాషలలో తమిళం ఒకటి. అందులో కూడా సంస్కృత పదాలు అనేకం వున్నవి.

ఏ భాష అయినా పరిభాషా పదాలను స్వీకరించవచ్చు. అది భాషా సంపదను వృద్ధి చేస్తుంది. ఆంగ్లం అనేక భాషల పదాలను స్వీకరించింది. ఉత్తర భారతంలో కూడా ఇటువంటి పరిణామం జరుగుతున్నది. కొంతవరకు దక్షిణ భారతంలో కూడా ఒక భాష మరొక భాషతో విస్తృతమైన యత్నించడం శుభోదర్కం.

సాంకేతిక, శాస్త్ర పదాలు అంతర్జాతీయ వ్యవహారం దృష్ట్యా కొద్దిపాటి మార్పులతో దేశమంతటా ఒకేవిధంగా వుండడం మంచిదని మేము నిర్ణయించాము. ఈ విధంగా భారత భాషల మధ్య సన్నిహిత్యం పెంపొందుతుంది.

రాజ్యాంగంలో 14 జాతీయ భాషలను ఉదహరించారు. కేంద్ర ప్రభుత్వ కార్యకలాపాలకు హిందీ వివిధ భాషలవారిని కలిపే "లింకు" భాష అవుతుంది. దీనికి జాతీయ భాష స్వరూపం అన్ని భారత భాషలకు వుంది.

మద్రాసులో తమిళం అధికార భాష అని అన్నాదురై అన్నారు. అది పార్టీదాయకమే. వివిధ ప్రాంతాలలో అచ్చటి భాషలు అధికార భాషలు ఎందుకు చెయ్యబడవో అర్థం కాకుండా వుంది. నిజానికి విద్యావిషయికంగా ప్రభుత్వ కార్యకలాపాలకు అధికార భాషలే!

ప్రాంతీయ భాషలు అభివృద్ధి చెందినవి కొంతీ రాటికొక సమానభాష (లింక్‌లాంగ్వేజ్) అవసరం వృద్ధి చెందుతుంది. ఇంతవరకు ఆంగ్లం వివిధ భాషా ప్రాంతాలకు సంధాన భాషగా వుంది. దీని ప్రాధాన్యం పోను పోను తగ్గిపోతుంది. దాని స్థానాన్ని హిందీ ఆక్రమించడం హిందీయేతర ప్రాంతాలవారికి చాలా ఇబ్బందే. కాదనను. అందుచేత అధికార భాష విషయంలో ఏదైనా మార్పు జరిగితే అది హిందీయేతర ప్రాంతాలవారికి అవరోధం కాకుండ చూడాలి; చూస్తాము.

"ఎంతో చర్చించి, వాదించి, పరిశీలించి, పునఃపరిశీలించి హిందీ రాజ్యాంగంలో ప్రత్యేక స్థానమిచ్చాము. దానిని చుంకనగా తేలికగా చూడడం తగదు; తగదు.

"ఈబిల్లునుఆమోదిస్తున్నాంకానిముందు ముందు ఏం జరుగుతుందో ఆలోచిస్తే మాకు అంతసంతోషకరంగాలేదు అని ఎవరైనా అంటే నేను అర్థంచేసుకోగలను భవిష్యత్తుకు సంబంధించిన నిర్ణయాలు మనం సృష్టించగలమేగాని సాంకేతికంగా శాస్త్రీయంగా బ్రహ్మాండమైన పరిణామాలు సంబంధిస్తున్న ఈ రోజుల్లో భవిష్యత్తును మనం అదుపు చేయలేం" సాంకేతిక, విజ్ఞానశాస్త్రాలలో విజ్ఞాన సమపార్జనను పరిమితం చేసేట్టుగా, భాషారంగంలో ఛాందసవర్యాభిమానకోరండు కాబట్టి విదేశీభాషలతో పరిచయం అవసరమవుతుంది అయినప్పటికీ తమ భాషద్వారా తాము నేర్చుకొంటున్నామని విదేశ భాషపై ఆధారపడటం లేదన్నభావం మన ప్రజలలో కలగాలి. కనుక, భాషారంగంలో ఈ రెండింటికి మధ్యేమార్గంగా వెళ్లాలి. ఈ దృష్టితోచూస్తే ఈ బిల్లులో సూచించిన పద్ధతి చాలా ఉత్తమంగా కన్పిస్తుంది. ఇది రెండు అతివాదాలమధ్య రాజీకాదు. భాషాసమస్య చాలా చిక్కుసమస్య కనుక ఈ బిల్లులో పేర్కొన్నది రాజీకాదుకాని, ఇదే సహేతుకము, ఆచరణీయము అయినపద్ధతి."

"ఈ బిల్లులో ఉన్నదల్లా, ఇంగ్లీషు అదనపుభాషగా లేదా సహ అధికారభాషగా కొనసాగింపబడాలనే. అలాగా ప్రాంతీయ భాషల అభివృద్ధిని ప్రోత్సహించడానికి చేయగలిగిందల్లా చేస్తాం. ఆ భాషలద్వారానే ప్రజలను అర్థం చేసుకోగలం. ఇందుకుగాను, పాఠశాలల్లో, కళాశాలలో విద్యాబోధన ప్రాంతీయభాషలలోనే జరగడం ముఖ్యం.

"నిజభాషే ప్రజలమధ్య లంకెగా, హిందీ క్రొత్తపదాలకు అర్థమైన స్థానం ఆక్రమించేట్లు చేయడం అవసరం. ఇందుకు సాయకక్షువా ప్రయత్నిస్తాం, కాని మనం ఏం చేసినా బలవంతంగా చేయకూడదు. హిందీని అభిలభారత అధికారభాషగా అంగీకరించాలని ప్రజలను రుద్దకూడదు. అలాగ నేనిని చేసినా, హిందీ అభివృద్ధి దెబ్బతినేటట్టుంది.

భారత్‌లో ఆంగ్లం చిరకాలం ఎల్లకాలం అధికారభాష కాదగుననే సూచనకూడా సరియైనదికాదు. ప్రాంతీయ భాషలు మాత్రమే తెలిసి, ఆంగ్లం ఎరుగని జనబాహుళ్యానికి, ఇతరులకు ఆధారం ఎల్లకాలం వుంచలేము. సంధ్యాభాషగా హిందీని అభివృద్ధి పరచాలి. అందుకుతగిన దృఢమైన ప్రాతిపదిక వున్నదని మా దృఢ విశ్వాసం.

ఇతర భారత భాషలకంటే గొప్పదని ఎవ్వరూ అనరు. తమిళం ఇంకా ప్రాచీనమైనది. సంస్కృతంతో దాదాపు సమానమైన "ఈడు" కలది. కాని హిందీ అభివృద్ధి చెందింది; ప్రభుత్వపు ఆదరణ లేకుండానే జాతీయ భాషగా అభివృద్ధి చెందుతున్నది.

ఉత్తరాదివారుకూడా దక్షిణ భారతభాషలు అభ్యసించాలి. బరోపాలో రూడు వాలుగు భాషలు తెలుసుకొని వుంటారు. పరభాషా సంపర్కంవల్ల స్వీయభాషా సంపద పెరుగుతుంది. అందుచేతనే పుదుచ్చేరిలో ఫ్రెంచి భాషా బోధనను ప్రోత్సహిస్తున్నాము. భాషకూ భాషకూ పోటీ అనర్థదాయకం. సంస్కృతాన్ని జాతీయభాష చెయ్యాలనే వాదంకూడా సరియైనదికాదు. సంస్కృతమ భ్యసించి మాతృభాషా పరిజ్ఞానం పెంపొందించుకొనండి. హిందీభాషకు దురభిమానుల నిరతిచర్యలు హిందీకి కీడు తేగలవు. భాషనుబట్టి ప్రజల తీరుతెన్నులు తెలుసుకోవచ్చుననే మిల్డన్ మహాశయునిఉద్బోధ ఈ సందర్భంలో గమనార్హం. మనదేశంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతీయభాషలూ రాజ్యాంగరీత్యా జాతీయభాషలే వాటికి హిందీ సంధాన భాష కాదగును."

చర్చ సందర్భంలో శ్రీ ఎమ్. గోవిందరెడ్డి (కాంగ్రెస్ మెంబర్) బిల్లును సమర్థిస్తూ ఇంగ్లీషు స్థానాన్ని హిందీ సంభంగా ఆక్రమించడానికి సంభమార్గం రేయవలసింది హిందీభాషావాదులే నన్నారు.

ప్రస్తుతానికి హిందీ జాతీయభాషకాదగు శక్తిసామర్థ్యతలు లేవనే అభిప్రాయాన్ని శ్రీ కె. వి. రఘునాథరెడ్డి (స్వతంత్రుడు ఆంధ్ర) వ్యక్తంచేశారు. శాస్త్ర, సాంకేతిక గ్రంథాలను ఇంతవరకు హిందీలో అనువదించాస్తుడు దక్షిణ భారతంవారికి హిందీ పెనుభూతం కాగలదన్నారు.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు (కాంగ్రెసు ఆంధ్ర) మాట్లాడుతూ క్లిష్టమైన పదాలను హిందీ శాస్త్ర పదకోశంలో వాడుతున్నారన్నారు.

హిందీలోకి దక్షిణభారతపదాలు, ముఖ్యంగా తమిళపదాలు విరివిగా తీసుకోవాలని శ్రీ రోహిత్ దవే (పి. ఎస్. పి. గుజరాత్) సూచించారు.

ఆంగ్లం కొనసాగింపు అవసరమని శ్రీ ఎమ్. గుప్తా (నామినేట్ సభ్యుడు—యు. పి.) విమర్శించారు.

శ్రీ అక్బర్ అలీఖాన్ (కాంగ్రెస్-ఆంధ్ర) మాట్లాడుతూ, అన్ని ప్రాంతీయభాషలను అభివృద్ధిపరచడం నేడు అవసరమని, హఠాత్తుగాకాక క్రమక్రమంగా ఆంగ్లంస్థానాన్ని హిందీ ఆక్రమించాలన్నారు.

దేశైక్యతకు దారితీసే పరిణామాన్ని డి. ఎమ్. కె. ప్రతిఘటించడాన్ని శ్రీ మతి కె. భారత (కాంగ్రెస్-కేరళ) విమర్శించారు. భారతభాష అన్నింటికీ ఒకలిపి రూపొందించవలసిందని కోరారు.

హిందీలోకి మార్పులకు గడువు నిర్ణయించాలని శ్రీమతి సీతారామానంద్ (కాంగ్రెస్-ఎం.పి) సూచించారు.

ప్రభుత్వోద్యోగాల విషయంలో దక్షిణాది వారికి తగుహామీలు ఇవ్వాలని శ్రీ ఆర్. ఆర్ దివాకర్ (నామినేటెడ్) కోరారు.

జాతీయభాషలలో ఒకటిగా ఆంగ్లం ఉండడమే మంచిదని శ్రీ ముక్కా గోవిందరెడ్డి (పి. ఎస్. పి.-మైసూర్) అన్నారు.

ఏడెన్ పరిస్థితులపై సమితి బృందం దర్యాప్తు

తీర్మానానికి ప్రత్యేక సంఘం ఆమోదం

సమితికార్యాలయం, న్యూయార్క్, మే 4: ఏడెన్‌లోకి సమితి బృందాన్ని ప్రవేశించనీయటానికి బ్రిటన్ నిరాకరించినట్లు ప్రకటన జరిగినప్పటికీ, అలాంటి బృందం ఒకదానిని ఏడెన్‌లో ప్రవేశించేటట్లు చూడాలని వలసవాదానికి సంబంధించిన ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సంఘం నిన్న తీర్మానించింది.

ఈ నిర్ణయంపై జరిగిన ఓటింగులో 18 మంది అనుకూలంగా ఓటుచేయగా అయిదుగురు వ్యతిరేకంగా ఓటుచేశారు. ఈ సంఘంలో మొత్తం 24 గురు సభ్యులున్నారు.

ఏడెన్‌ను గురించి బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చలకుగాను లండన్ పోవలసినదిగా ఆ బృందాన్ని కోరుతారు. ఈ బృందం అధికారరీత్యా ఒక ఉపసంఘంగా వ్యవహరిస్తుంది.

ఏడెన్‌ను దర్శించి అక్కడి విషయాలు తెలుసుకోవానికి సమితిబృందం దీనిని అనుమతించేదీలేదని బ్రిటన్, ఆ ప్రత్యేక సంఘానికి యిదివరలో రెండుసార్లు స్పష్టంచేసిఉంది.

జయప్రదమైన ఆ తీర్మానాన్ని సమిష్టిగా ప్రతిపాదించిన దేశాల్లో భారతదేశం గూడా ఉంది.

బ్రిటన్, అమెరికా, ఇటలీ, డెన్మార్క్, ఆస్ట్రేలియా తీర్మానాన్ని ప్రతిఘటించాయి.

బ్రిటన్‌ను ఆ సంఘంలో ఒక నేరస్థుని మాదిరి చూస్తున్నారని బ్రిటిష్ ప్రతినిధి శ్రీ సెసిల్ కింగ్ పేర్కొన్నారు.

హైదరాబాదులో పబ్లిక్‌గార్డెన్సులో ఎదురుగా కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఆవిష్కరించిన సర్దార్ పటేల్ విగ్రహము. దీనిని కాస్మొపాలిటన్‌వారు ఏర్పాటుచేశారు.

'కాశ్మీర్ పరిష్కారానికి బ్రిటిష్ సైనికసహాయానికిముడిలేదు'

కామన్వెల్తు మంత్రి శాండీస్ విస్పష్ట ప్రకటన

ఈసారి ఢిల్లీలో కాశ్మీర్ చర్చలు పురోభివృద్ధి సాధించగలవని ఆశాభావం

న్యూఢిల్లీ, మే 4:

కాశ్మీర్, తత్సంబంధమైన ఇతర విషయాలపై జరుగనున్న భారత పాకిస్తాన్ చర్చలలో కొంతవరకు అభివృద్ధి కనిపిస్తుందనే ఆశిస్తున్నామని బ్రిటిష్ కామన్వెల్తుసంబంధాలమంత్రి శ్రీ డంకన్ శాండీస్ వ్యక్తంచేశారు.

కాశ్మీర్‌సమస్యపై ఒప్పందం కుదిరితేనే చైనాప్రమాదాన్ని ఎదుర్కొనటానికి భారత్‌కు సహాయంచేస్తామని, తమ దేశం ఎన్నడూ నిర్బంధించివుండలేదని బొంబాయికి బయలుదేరబోయేముందు విలేకరులగోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ శాండీస్ మరొకసారి స్పష్టంచేశారు.

"కరాచీలోను, ఢిల్లీలోను ఈ రెండుచోట్ల నేను జరిపిన చర్చలు ఎంతో ప్రోత్సాహజనకంగా కనిపించాయి. కాశ్మీర్‌వివాదం విషయంలో కొన్నిచిక్కులను అధిగమించవలసి ఉన్నప్పటికీ నిర్మాణాత్మకమైన పద్ధతిలో ఈ సమస్యను పరిష్కరించుకోవాలని భారత - పాకిస్తాన్‌లు చాలా ఆదుర్దాగా ఉన్నాయి" అన్నారు.

చైనా ఉపద్రవం ఒక్క భారతదేశానికి మాత్రమేకాకుండా యావత్తు ఉపఖండానికి నిరంతరంగా ఉండేదనీ మాతోబాటు అమెరికా ప్రభుత్వంగూడా భావిస్తున్నది. కాబట్టి భారత్‌కు తోడ్పడటంలో మావంతుపాత్ర నిర్వహించటానికి మేమెంతో ఆతురతతో ఉన్నాము' అని బ్రిటిష్‌మంత్రి చెప్పారు.

తరువాత కాశ్మీర్‌ను ప్రస్తావించి శాండీస్ ఇంకా ఈవిధంగా తెలియజేశారు: "కాశ్మీర్ సమస్య పరిష్కారమై లేగాని సైనికసహాయం జరగదని మేము ఒకవేళ పెట్టినట్లు చెబుతున్నారు. ఈ వరలను మేము ఉపసంహరించినట్లుగూడా చెప్పబడుతున్నది వాస్తవ మేమిటంటే మే మసలు ఆలాంటివరలు ఎన్నడూ విధించనే లేదు. ఉపసంహరించనూ లేదు. కిందటివర్షయం భారత్ పర్యటననుంచి తిరిగివెళ్ళినతరు త, సైనిక సహాయానికి కాశ్మీర్ పరిష్కారం ఒకషరతుగా ఉండదని కామన్స్‌లో తెలిపివున్నాను. ఇప్పుడు పరిస్థితి కూడా అంతే. కామన్వెల్తు సభ్యదేశాలయిన ఈ ఉభయదేశాలమధ్య ఈ వివాదం పరిష్కారమైతే మావిని బాగా సుఖమవుతుంది. అందుచేతనే భారత-పాకిస్తాన్‌లమధ్య జరుగనున్న చర్చల్లో మంచి పురోభివృద్ధి జరగాలని నేను ఆశిస్తున్నాను"

తమ ఈ ఢిల్లీపర్యటనను మాటూలుగా కామన్వెల్త్ దేశాలమధ్య సన్నిహిత సంబంధాలను నిలబెట్టుకోటానికి ఉద్దేశించబడిన పర్యటనగా శాండీస్ అభివర్ణించారు.

శ్రీ నెహ్రూ తదితర కేంద్రమంత్రులు శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, వై. బి. చవన్, టి. టి. కృష్ణమాచారి, లాల్‌బహదూర్ శాస్త్రిగార్లతో తాను జరిపిన చర్చలు అత్యంత సుహృద్భావపూర్వకంగను, పరస్పర విశ్వాసంతోను జరిగాయన్నారు.

నెహ్రూతో గంటసేపు గోష్ఠి

శ్రీ శాండీస్ నేడు తమ తుదివరుసచర్చల్లో ప్రధానమంత్రి శ్రీనెహ్రూతో గంటకుపైగా మంతనాలు జరిపారు. కాశ్మీర్‌ను గురించే వీరు ఉభయులు ముఖ్యంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

భారత పాకిస్తాన్ మంత్రివర్గ చర్చల్లో భారత ప్రతినిధివర్గం నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్. విదేశాంగ కార్యదర్శి శ్రీ యం. దేశాయ్, కామన్వెల్తు కార్యదర్శి వై. డి. గుండేవియా, బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్ గోర్గేబూత్‌లు ఆ చర్చలకు హాజరైనారు.

శ్రీ శాండీస్‌కు సర్దార్ స్వరణ్ సింగ్ ప్రభృతులు వీడ్కోలిచ్చారు.

బొంబాయిలో శాండీస్

బొంబాయి, మే 4: శ్రీ శాండీస్ ఢిల్లీనుంచి రాత్రి ఇక్కడికి వచ్చినప్పుడు విలేకరులతో మాట్లాడుతూబొంబాయి దర్శించటం యిదే ప్రథమమనీ తన పాత స్నేహితురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను కలుసుకుంటున్నందుకు ఎంతో ఆనందిస్తున్నానని తెలియజేశారు.

రేపు రాత్రి ఆగస్టు జార్జిలో బయలుదేరి వెళతారు.

కాశ్మీర్ వివాదం సెంటోకు బలహీనత

—హోమ్

లండన్, మే 5: బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోమ్ కరాచీలో జరిగిన మధ్యాసియా రక్షణకూటమి (సెంటో) మంత్రుల సమావేశంలో నిన్న అక్కడికి తిరిగివచ్చిన మీదట విలేకరులతో మాట్లాడుతూ సెంటో సభ్యదేశాలపేటి మీదా కమ్యూనిస్టుదాడి జరగనంత యాత్ర చేయకపోవటం, యాదృచ్ఛిక వంఘటన కాదన్నారు (భారత్ సెంటో సభ్యదేశం కాదు.)

అయితే భారత, పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్ సమస్య పరిష్కృతంగా ఉన్నట్లయితే సెంటో కూటమికి ఒక బలహీనతగానే ఉంటుందని అన్నారు.

సిరియా, ఇరాక్, ఈజిప్టుల నూతనఆరబ్ సమాఖ్య మధ్యధరా పరిస్థితి సుస్థిరంచేసటానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

బక్షి విమర్శ

శ్రీనగర్, మే 4: కాశ్మీర్‌లోయ విభజనకు పథకాలు వేస్తున్న జనవాక్య సంఘాన్ని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్. నిశితంగా విమర్శించారు. కాశ్మీర్ విభజనవల్ల ప్రజలు బానిసల పరిస్థితికి దిగజారిపోగలరన్నారు.

ఆకాశవాణి ఆదివారం కార్యక్రమంలో మార్పు

విజయవాడ, మే 5: నేటినుండి ప్రతి ఆదివారం 2-30 గంటలకు 'భారత ప్రతిరూపము' అన్న కార్యక్రమం స్థానే 'స్వేచ్ఛ పరిధులు' అన్న కార్యక్రమాన్ని 15 నుండి పాలేసేపు ఆకాశవాణి అన్ని కేంద్రాలనుండి ప్రసారం చేస్తుంది.

సైనికశక్తికన్న నైతిక శక్తి బలమైనది

—ప్రధాని నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 4

ఏ దేశపుయొక్క బలమైనా దాని సైనికశక్తిపైన నేగాక నైతిక విలువపైన కూడా ఆధారపడి వుంటుందని ప్రధానమంత్రి నెహ్రూ నేడు ఇక్కడ అన్నారు.

ఆకాశవాణి ఆడిటోరియంలో అనువ్రత్ సమితి ఏర్పాటు చేసిన "నైతికశక్తి మహోత్సవ"లో పాల్గొంటూ సైనికశక్తితో సాధించిన అధికృత స్వల్పకాలము వుండగలదని, నైతిక శక్తి నిత్య, శాశ్వతములని నెహ్రూ చెప్పారు.

"చైనావారి దురాక్రమణ అనేక సమస్యలు తెచ్చిపెట్టింది. సర్వ సైనికశక్తితో భారతదేశము చైనా సరిహద్దులను ఎదుర్కొంటుంది. దురాక్రమణను ఎదుర్కొనని దేశాన్ని పిరికిదేశమని చెప్పవచ్చును ఆత్మ నశించిందని చెప్పవచ్చును. బలవంతముగా చైనా ప్రవేశపెట్టుదలచిన సిద్ధాంతాలను మనము వ్యతిరేకిస్తాము. అయితే చైనావారిని ద్వేషించకూడదని, వారిని నిందించకూడదని మన నీతి చెప్తోంది.

భారతదేశము అనేక ఒడుదుడుకులను ఎదుర్కొన్నది. అయినా నైతికవిలువలను మాత్రం యథాతథముగా నిలబెట్టుకోగలిగింది. నైతిక శక్తితోనే దేశము స్వాతంత్ర్యోద్యమంలో విజయం సాధించింది మహాత్మా గాంధీ శారీరకముగా బలిష్ఠులు గాదు. అయినా వారికి మనోదార్ఢ్యము, ఆత్మబలము బాగా వున్నాయి. అందువలన కష్టాలకు వెనుదీసేవారు కాదు. ఆనేక మతాలు, భాషలు, కులాలు వున్న భారతదేశంలో నైతికశక్తి ఒకడొరులు ఎల్లా కలిసిమెలిసి వుండాలో బోధిస్తున్నది.

విద్య, తదితర సాధనాల ద్వారా నైతికవిలువలు బోధించుటకు ప్రభుత్వము కృషి చేస్తున్నది. మన ప్రజలలో పెద్దలోపము ఏమనగా ఇతరులకు చెప్పే నీతిని తాము అనుసరించరు. ఇది చాలా ప్రమాదము. ప్రజలు ఈ విషయాలలో జాగ్రత్తగా వుండాలి సంఘం, వ్యక్తులు కూడా నైతిక సూత్రాలను పాటించాలి. మనము లక్ష్యముగా పెట్టుకొన్న సామ్యవాద పరిధి సమాజ స్థాపనకు ఇది అత్యంత అవసరము" అని ప్రధానమంత్రి నెహ్రూ చెప్పారు.

అనువ్రత్ సమితి అధ్యక్షుడు, కార్మికమంత్రి శ్రీ జైనుఖ్‌లాల్ హాథీ హృదయ పరివర్తన ద్వారా వ్యక్తులు, వ్యవస్థలలో మార్పు సాధ్యము, క్రమశిక్షణ, నిజాయితీని అలవర్చటము అనువ్రత్ సమితి ఉద్దేశ్యమని తెలియజేశారు.

సాంస్కృతిక ప్రతినిధివర్గాలు

పంపుకొనేందుకు రష్యా-భారత్ ఒప్పందం

మాస్కో, మే 4 1963-64 సంవత్సరంలో శాస్త్ర సాంస్కృతికరంగాలలో రష్యా భారత్ సహకారవృద్ధికి పథకం రూపొందించడమే తన రాక లక్ష్యమని భారతప్రభుత్వంలో శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల శాఖామంత్రి శ్రీ హుమయూన్‌కబీర్ నిన్న ఇక్కడ "టాస్" విలేకరితో ముచ్చటిస్తూ పేర్కొన్నారు. ఇంకా ఇలా ముచ్చటించారు:

"రష్యా, భారత్‌లమధ్య బహువిధ సహకారం వుంది. సాంస్కృతిక ఒప్పందం అందులో ఒక భాగం లేదా శాఖామాత్రమే. ప్రతిశాఖలోను ఉభయదేశాల సహకారం దినదినాభివృద్ధి చెందుతున్నది."

"పారిశ్రామికరంగంలో పెక్కు అవరోధాలను అధిగమించడానికి భారత్‌కు రష్యాసహాయం చేస్తూవున్నది. ఇందుమూలంగా ఉభయదేశాల ప్రజలమధ్య సాహిత్యం పెంపొందుతున్నది. భారత్, రష్యాలమధ్య మైత్రికూడా వృద్ధి చెందుతున్నది."

శ్రీ కబీర్ నిన్ననే మాస్కోచేరారు. భారత్ రష్యాలు సాంస్కృతిక ప్రతినిధివర్గాలను పంపుకొనేందుకై సిద్ధపరచిన ఒప్పందంపై సంతకం చెయ్యడం నిమిత్తం శ్రీ కబీర్ మాస్కో ఆరుదినాలు సోవియట్ అధికార వార్తా సంస్థ "టాస్" ప్రకటించింది.

క్రెమెట్స్‌వో విమానాశ్రయంలో శ్రీ కబీర్‌కు సాంస్కృతిక సంబంధాల అధినేత శ్రీ పెర్జరోమనావ్స్కీ, ఇతర అధికారులు, రష్యాలో భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ స్వాగతమిచ్చారు.

క్యూబా ప్రధాని డా॥ ఫిడెల్ కాస్ట్రో ఇటీవల మాస్కోవచ్చినప్పుడు సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌తో కలిసి రెడ్‌స్క్వేర్‌కు వెడుతున్న దృశ్యం. వారి కారు లెనిన్ ఎవెన్యూగుండా వెడుతుండగా వేలాది జనం హర్షధ్వానాలు చేశారు.

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, మరద్ద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అతి తప్పక నయమగును
తయారీదారులు: మూంగిలాల్ హర్జీమల్, విజయవాడ



ఉషా
నాణ్యతకు పెట్టింది పేరు.
అత్యధిక అమ్మకములు
జే ఇంజనీరింగు వర్క్స్ లిమిటెడ్, కలకత్తా-31.
పంపిణీదారులు: మెసర్సు. ఉషా సేల్స్ కార్పొరేట్ లిమిటెడ్, 120, అర్మీనియన్ వీధి, మద్రాసు-1.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad
Phone: Madras 22244 & 21747 Hyderabad 42703.